



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 26 నవంబర్ 2025 పేజీలు : 04


# రైతులంతా ఒకేసారి ఒకే రకం పంటలు వేయవద్దు

- దీనిపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదే - రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, నవంబర్, 25 ప్రభాతవార్త బ్యూరో**

రైతులంతా ఒకేసారి ఒకే రకం పంటలు సాగు చేసి నష్టపోవద్దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. కనగానపల్లి మండలం మామిళ్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే సునీత వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, కేంద్రీయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలతో రైతన్నామీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పలువురు రైతుల ఇళ్లకు వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు పంపిన పత్రాన్ని వారికి అందజేశారు. అన్నదాత సుఖీభవ మీకు అందిందా రెండు విడతలుగా ఎంత మేర సాయం అందింది, ఇందు కోసం ఎవరికైనా డబ్బు ఇచ్చారా వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. రైతులంతా ఈ పథకం విషయంలో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులకు 50 సబ్సిడీతో పశువుల దాణా అందజేశారు. ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత వివరించారు. ముఖ్యంగా గ్రామంలో కానీ, లేదా ఒక మండలంలో కానీ, జిల్లాలో కానీ రైతులంతా ఒకే రకం పంటలు ఒకే సీజన్లో సాగు చేయడం వల్ల గిట్టుబాటు ధరలు తగ్గిపోయే అవకాశం ఉంటుందన్నారు. ఎప్పుడైనా పంటలు తక్కువగా ఉన్నప్పుడు ధరలు బాగుంటాయన్నారు. రైతులంతా ఒకేసారి పంటలు సాగు చేయడం వల్ల దిగుబడులు ఎక్కువై ఎగుమతులు ఉండవన్నారు. ప్రస్తుతం టమోటా, అరటి, మొక్కజొన్న పంటల విషయంలో అదే జరుగుతోందన్నారు. రైతులు ఎప్పుడెప్పుడు, ఏ పంటలు సాగు చేయాలి, దిగుబడులు ఎక్కువగా రావాలంటే ఏం చేయాలి, వైరస్‌లు వచ్చినప్పుడు ఎలాంటి మందులు పిచికారి చేయాలి వంటి అంశాల గురించి వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. మరోవైపు వైసీపీ నాయకులు రైతులను అడ్డం పెట్టుకొని కొత్తరకం డ్రామాలు మొదలు పెట్టారన్నారు. అధికారంలో ఉండగా ఏ ఒక్క రైతుకు కూడా న్యాయం చేయని వారు ఇప్పుడు రోడ్డెక్కి నిరసనలు చేస్తామని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. మీరు అధికారంలో ఉండగా కనీసం ఒక రైతుకైనా డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించారా అని నిలదీశారు. సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి, రైతుల కష్టాల గురించి ఏ రోజు పట్టించుకోని వారు ఇప్పుడు తగుదునమ్మా అంటూ బయలుదేరారని ఎమ్మెల్యే సునీత విమర్శలు చేశారు.

# రైతు కోసం...రైతన్న మీ కోసం..!!



రచ్చబండలో మాట్లాడుతున్న రైతులు

- త్వరలో గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణం
- రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత
- అనుమతులు రాగానే రిజర్వాయర్ నిర్మాణం
- గుడిపల్లి రిజర్వాయర్‌తో గోరంట్లకు సాగు, తాగునీరు
- పంచసూత్రాలతో అన్నదాతలకు మేలు
- జగన్ వి చిల్లర రాజకీయాలు...మంత్రి సవిత
- గుమ్మయ్యగారిపల్లిలో రైతన్నా మీ కోసం

**గోరంట్ల, నవంబర్ 25 ప్రభాతవార్త**

త్వరలో గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టనున్నామని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని, అనుమతులు రాగానే ఆ రిజర్వాయర్ పనులు ప్రారంభించి, గోరంట్లకు సాగు, తాగునీరందివ్వనున్నామని రాష్ట్ర బిసి ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అన్నదాతలకు మేలు కలిగేలా రైతన్నా మీకోసం కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నీటిభద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే పంచసూత్రాల విధానాలపై రైతులకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించనున్నామన్నారు. సమయం, సందర్భం లేకుండా జగన్‌రెడ్డి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారంటూ మండిపడ్డారు. గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమంతో పాటు సంపద సృష్టి, ఉపాధి కల్పనే ధ్యేయంగా సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ముఖ్యంగా రైతులకు మేలు చేసేలా కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. ఇటీవలే అన్నదాత సుఖీభవ పథకం కింద రెండవ విడత నిధులు మంజూరు చేశామన్నారు. 46.85 లక్షల మంది రైతులకు రెండు విడతల్లో 3,135 కోట్లు జమ చేశామన్నారు. ఇప్పుడు రైతన్నా మీకోసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే పంచ సూత్రాల విధానాలపై నేరుగా రైతుల ఇళ్లకే వెళ్లి వివరించనున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు.



రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి సవిత

**గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి కృషి :**

గోరంట్లకు సాగు, తాగునీరు అందించడానికి గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ రిజర్వాయర్ నిర్మాణంపై ఇప్పటికే సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని, ప్రతిపాదనలు సైతం పంపామని వెల్లడించారు. అనుమతులు రాగానే ఈ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేయనున్నామన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కుడి కాలువ ద్వారా గుడిపల్లి రిజర్వాయర్‌కు నీరు తీసుకొచ్చి చిలమత్తూరు, గోరంట్లకు నీరందిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో గోరంట్లలో 8.50 కోట్లతో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. త్వరలో 3 కోట్లతో 62 పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. స్థానిక బిసి హాస్టల్‌ను 20 లక్షలతో మరమ్మతులు చేశామన్నారు. గోరంట్ల మండలానికి కొత్తగా రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

**జగన్ వి చిల్లర రాజకీయాలు :**

అనంతరం మంత్రి సవిత తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సత్యసాయి జిల్లాలో 43 వేల మంది రైతులకు 190 కోట్లు, పెనుకొండ నియోజకవర్గంలో 12 వేల మందికి 8 కోట్లు అందజేసినట్లు తెలిపారు. జగన్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సమయం, సందర్భం లేకుండా జగన్‌రెడ్డి ఎక్కడికి వెళ్లినా రపా...రపా...అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఉన్న 11 సీట్లు వచ్చే ఎన్నికల్లో కోల్పోవడం ఖాయమని మంత్రి సవిత జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యపు నీడలో గోరంట్ల గిరిజన గురుకుల పాఠశాల

# వాచ్‌మ్యానే వంట మాస్టర్... స్టూడెంట్స్‌కు ఫుడ్ పాయిజన్..



ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న విద్యార్థులు

- గురుకుల పాఠశాలలో 6 మంది విద్యార్థులకు అస్వస్థత
- పప్పు అన్నం తిని వాంతులు విరోచనాలు విష జ్వరాలతో ఆసుపత్రిలో విద్యార్థులు
- సిబ్బంది కొరతతో విద్యార్థులకు అసౌకర్యాలు
- వంట గదిలో కుళ్లిన కూరగాయలు, గదినిండా ఎలుకలు, వండిన అన్నంలో పురుగులు
- అందుబాటులో లేని ప్రిన్సిపాల్
- విద్యార్థులు సురక్షితం తప్పిన పెను ప్రమాదం
- స్పందించిన మంత్రి సవితమ్మ
- బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశాలు
- విద్యార్థులను పరామర్శించిన గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు రవీంద్ర నాయక్



తీవ్ర అనారోగ్యంతో హాస్టల్లో ఉన్న విద్యార్థులు.



గోరంట్లలోని గురుకుల పాఠశాల ఇదే

**గోరంట్ల నవంబర్ 25 ప్రభాతవార్త**

కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగోలేక చదువుపై ఉన్న మమకారంతో రాజీ పడలేక చదివి భవిష్యత్తుకు మంచి మార్గం అని భావించి ప్రాంతం ఏదైనా దూరం ఎంత ఉన్న మాకు చదివే ముఖ్యమని భావించిన పేద గిరిజన విద్యార్థులు గురుకుల పాఠశాలలో చేరితే అక్కడ సిబ్బంది నిర్లక్ష్యమో, లేక నాసీ రకం వంటలో ఇలా ఏదో ఒక సమస్య వల్ల ఆ పేద విద్యార్థులకు శాపంగా మారుతుందని గోరంట్ల గురుకుల పాఠశాల విద్యార్థుల పరిస్థితిని చూస్తే అర్థమవుతుంది. ఇందుకు నిదర్శనమే మంగళవారం మధ్యాహ్నం ఆ గిరిజన విద్యార్థులు తిన్న పప్పు అన్నం వల్ల ఆరు మందికి పైగా



పాడైన క్యారెట్



కూరగాయల గదిలో మరణించిన ఎలుకలు.

విద్యార్థులు అస్వస్థకు గురైన సంఘటన నిదర్శనంగా తెలుస్తోంది. ఈ సమాచారం తెలుసు కున్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ హుటా హుటిన స్పందిస్తూ పిల్లల ఆరోగ్యం పై వైద్యాధికారులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం ఇవ్వాలని ఆదేశించారు. అలాగే ఈ సంఘటనకు

మిగతా 4లో....

# వైసీపీ మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ మాజీ మంత్రి పల్లె

**అనంతపురం, నవంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మండి పడ్డారు. ఈ మేరకు మంగళవారం మాజీమంత్రి పల్లె నివాసం నుంచి మీడియా ద్వారా మాట్లాడుతూ..డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని ఒరేయ్ అని సంబోధించడం నీకు సంస్కారం లేని అజ్ఞానివని అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఇష్టానుసారంగా నోటికి వచ్చిన కూతలు కూసాడు, ఇది సరైంది కాదన్నారు. రాష్ట్రాన్ని దశ దిశా మార్చగలిగే శక్తి సామర్థ్యాలు కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళుతున్నారన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆ కార్యక్రమాల్లో కొంత బిజీగా ఉండడం వల్ల రాజకీయాలు మాట్లాడకూడదు అనే ఉద్దేశంతో ఈరోజు మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించాల్సి వచ్చిందన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అభివృద్ధిలో ఒక లెజెండ్‌గా పని చేస్తున్నారన్నారు. నీవు ఎమ్మెల్యేగానీ 5 ఏళ్ల సర్వీసులో కనీసం 5 నిమిషాలైనా అసెంబ్లీ లో మాట్లాడవా శ్రీధర్ రెడ్డి అని ప్రశ్నించారు. నీవు వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా చేయలేని అభివృద్ధి పనులు ఎమ్మెల్యే పల్లె సింధూర చేతల్లో చూపించారన్నారు. చిన్న వయసులో మహిళా ఎమ్మెల్యేగా అభివృద్ధిలో పల్లె సింధూరకు సాటిలేరన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో కొత్త పెన్షన్లు ఇవ్వలేదని కారు కూతలు కూశావు. కొత్తగా మంజూరైన పెన్షన్లు ఆమడ గూరు మండలంలో 70, బుక్కపట్నం మండలంలో 82, కొత్తచెరువు మండలంలో 64, నల్లమాడ మండలంలో 78, ఒడి చెరువు మండలంలో 85, పుట్టపర్తి మండలంలో 80 ,పుట్టపర్తి అర్బన్‌లో 47 మొత్తం 506 కొత్త పెన్షన్లను ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మంజూరు చేయించారన్నారు. శ్రీధర్ రెడ్డి నీలాగా మత్తులో ఊగుతూ డాన్సులు చేస్తూ ఫోజులిచ్చి మాట్లాడితే టీవీ ల్లో చూపిస్తారని అహంకారంతో పిచ్చిగా మాట్లాడావు. పుట్టపర్తి నియోజవర్గంలో అవినీతికి బ్రాండ్ అబాసిడర్ నీవు. ఇప్పటికీ నీవు వన్ టైమ్ ఎమ్మెల్యేవి. ప్రజలకు మంచి పనులు చేయడానికి ప్రయత్నించు అంతే కానీ అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పైన, నాపై, విమర్శలు చేయడం మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని హెచ్చరించారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఒడి చెరువు నల్లమాడ, అమడ గూరు మండలాలకు త్రాగునీటి ప్రాజెక్టులు, బుక్కపట్నం కొత్తచెరువు పుట్టపర్తి ఈ మూడు మండలాలకు సమగ్ర త్రాగునీటి పథకాలను ప్రత్యేకంగా మంజూరు అయ్యేలా కూటమి ప్రభుత్వం లో పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యేగా పల్లె సింధూర రెడ్డి చొరవ చూపారు.ఇదే అభివృద్ధికి నిదర్శనం అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వైసిపి మాజీ ఎమ్మెల్యే దుద్దేకుంట శ్రీధర్ రెడ్డికి సవాల్ విసిరారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

# ఆధునిక, ప్రాయోగిక కోర్సులను ప్రవేశపెట్టాలి

- సెంట్రల్ యూనివర్సిటీ విసితో ప్రత్యేక సమావేశంలో ఎంపి - యూనివర్సిటీలో మొక్కలు నాటిన ఎంపి అంబికా లక్ష్మీనారాయణ



యూనివర్సిటీలో మొక్కలు నాటుతున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ



సమావేశంలో ఎంపి, విసిలు

**అనంతపురం, నవంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో**

నేటి యువతకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించే విధంగా ఆధునిక, ప్రాయోగిక కోర్సులను ప్రవేశపెట్టాలని వైస్ ఛాన్సలర్‌ని కోరారు. అదేవిధంగా, కృత్రిమ మేధస్సు టెక్నాలజీ ఆధారిత కోర్సులతో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఎంపి అంబికా లక్ష్మీనారాయణ అభిప్రాయపడ్డారు. మంగళవారం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ బుక్కరాయసముద్రం మండలంలోని సెంట్రల్ యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్ఎ కోరిని కలిసి విశ్వవిద్యాలయానికి సంబంధించిన అనేక అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు, ఎంపీ గారు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మొక్కను నాటారు. అనంతరం జరిగిన చర్చలో విశ్వవిద్యాలయ అభివృద్ధి, విద్యార్థుల శ్రేయస్సు, కొత్త కోర్సుల స్థాపన వంటి వివిధ అంశాలపై సూచనలు చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ తెలిపారు. విశ్వవిద్యాలయం దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందేలా కృషి చేయాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కోరి యూనివర్సిటీ ప్రస్తుత కార్యకలాపాలను వివరంగా వివరించి, కొన్ని అదనపు వసతులు ఏర్పాటు అవసరాన్ని ప్రస్తావించారు. ముఖ్యంగా విశ్వవిద్యాలయ కాంపౌండ్ వాల్ మిగిలిన భాగం పూర్తిచేయడం, డ్రింకింగ్ వాటర్ సప్లై పనులను వేగవంతంగా పూర్తి చేయడం, జంతులూరు నుండి కొర్రపాడు వరకు రోడ్డు నిర్మాణం చేయడం, విద్యార్థుల సౌకర్యార్థం 24 ఎకరాల స్థలాన్ని అభివృద్ధి చేయడం మరియు ఏటీఎం సదుపాయం కల్పించడం, ఎంపీ నిధుల ద్వారా బస్ షెల్టర్ ఏర్పాటు చేయడం, ఉద్యానవన పంటలు సంబంధించి రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కోర్సులను, టెక్స్టైల్స్ అండ్ ఫ్యాషన్ టెక్నాలజీ, బిఎస్సీ జియోలజీ, బిఎస్సీ కార్డియాలజీ లాంటి కోర్సులను ప్రవేశ పెట్టడానికి గల అవకాశాలు పరిశీలించి కేంద్ర ప్రభుత్వ అనుమతికి ప్రయత్నించాలని కోరారు. ఎంపీ విద్యార్థులకు శాస్త్రీయ వాతావరణంతో పాటు భద్రత, స్వచ్ఛమైన ఆహారం వంటి సదుపాయాలు సమర్థవంతంగా అందేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి, తదనుగుణ చర్యలు చేపట్టాలని తెలియజేశారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది

- మద్దతు ధరతో పంటలు కొనుగోలు చేయండి - జిల్లా కలెక్టర్‌ను కోరిన వైసిపి నేతలు

**అనంతపురం సిటీ, నవంబర్ 25 ప్రభాతవార్త**

జిల్లాలో పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతన్నల పరిస్థితి దయనీయంగా ఉందని తక్షణమే స్పందించి గిట్టుబాటు ధరకు పంటలను కొనుగోలు చేయాలని వైసిపి నేతలు జిల్లా కలెక్టర్‌ను కోరారు. వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, సమన్వయ కర్తలు సాకే శైలజానాథ్, తలారి రంగయ్య, విశ్వేశ్వర్‌రెడ్డిలు, పలువురు రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను మంగళవారం ఆయన ఛాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రైతాంగం ఎంతో కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పోవడంతో రోడ్డు పక్కన పారేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. పంట నష్ట పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడిలు కూడా అందడం లేదని వివరించారు. జిల్లాలో పంటల విస్తీర్ణ సాగు గణనీయంగా తగ్గిందని వివరించారు. ప్రభుత్వం దృష్టికి రైతుల పరిస్థితిని తీసుకెళ్లి మద్దతు ధరతో పంటలను కొనుగోలు చేసేలా చూడాలని వారు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం విలేకర్లతో వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులను పట్టించుకోవడమే మానేశారని విమర్శించారు. గతంలో కేవలం టమోటాలను మాత్రమే రోడ్డు పక్కన పడేసే పరిస్థితి జిల్లాలో కనిపించేదన్నారు. నేడు గిట్టుబాటు ధర లేక అరటి, ఉల్లిని కూడా రైతులు రోడ్డు పక్కన పారేస్తున్నారంటే ఎంత దయనీయ పరిస్థితుల్లో రైతులు ఉన్నారో గమనించ వచ్చన్నారు. అప్పులు చేసి పంటలు సాగు చేస్తే గిట్టుబాటు ధర రాకపోవడంతో పెట్టిన పెట్టుబడులు కూడా వెనక్కి రాక రైతుల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రైతులు వలసలతోపాటు ఆత్మహత్యలు చేసుకునేవారని, అవే పరిస్థితి నేడు పునరావృతం అవుతుందన్న ఆందోళనం వ్యక్తం చేశారు. ఏ ఒక్క పంటకు గిట్టుబాటు ధర లేక పోవడం తొలిసారిగా కూటమి ప్రభుత్వంలో మాత్రమే చూస్తున్నామని వారు విమర్శించారు. ప్రచార ఆర్భాటాలకు అనవసర విలాసాలకు ఖర్చు చేస్తున్న సీఎం, డిప్యూటీ సీఎంలు రైతులకు కనీసం గిట్టుబాటు ధర కూడా కల్పించలేరా అని వారు ప్రశ్నించారు. రైతాంగ సమస్యలపై కూటమి నేతలు స్పందించకుంటే కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయితీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి, సాకే చంద్ర, శ్రీనివాస్‌నాయక్, యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మారుతినాయుడు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న వైసిపి నేతలు

# ప్రాథమిక పాఠశాలల్లో బేస్ లైన్ అసెస్మెంట్ సర్వే

- జిల్లా వ్యాప్తంగా 135 క్లస్టర్లు - సోమవారం నుండి మొదలైన సర్వే - ఒక క్లస్టర్‌కి ఒక డైట్ కళాశాల విద్యార్థి, సిఆర్పి మ్యాపింగ్

**అనంతపురం న్యూటౌన్ , నవంబర్ 25 ప్రభాతవార్త**

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను చదువులు ముందుకు తీసుకెళ్లడానికి ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగా బేస్ లైన్ అసెస్మెంట్ సర్వేను సోమవారం నుండి ప్రారంభించింది. ఒక క్లస్టర్‌కు ఒక డైట్ కళాశాల విద్యార్థి, సీఆర్పీను మ్యాపింగ్ చేసి ఆ క్లస్టర్ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో సర్వే నిర్వహించనున్నారు. అందుకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు లీప్ యాప్‌లో అప్లోడ్ చేయనున్నారు. అనంతపురం జిల్లాలో 135 క్లస్టర్ పరిధిలో దాదాపు 1300 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలున్నాయి. అందులో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు లక్ష మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రతి ఏడాది వందరోజుల యాక్షన్ ప్లాను ప్రభుత్వం అమలు చేస్తుంది. ఆ విధంగానే ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కూడా అమలు చేయడానికి బేస్ లైన్ అసెస్మెంట్ సర్వే ద్వారా విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారో అనే వివరాలు తెలుసుకొని, తర్వాత వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేయడానికి ప్రభుత్వము ఆలోచన చేస్తుంది. అందులో భాగంగానే ఒక క్లస్టర్‌కు ఒక డైట్ కళాశాల విద్యార్థి, ఒక సీఆర్పీ ను మ్యాపింగ్ చేసి బృందాలుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ బృందం వారికి కేటాయించిన క్లస్టర్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు వెళ్లి అక్కడ లీప్ ఆప్‌లో పరీక్ష మాదిరిగా విద్యార్థులను పలు ప్రశ్నలు అడుగుతున్నారు. అలాగే గణితమైతే అంకెలు గుర్తించాలని ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు అని ఆ బృందాలు గుర్తించి అందుకు సంబంధించిన వివరాలను లీప్ యాప్ లో ఎప్పటికప్పుడే అప్లోడ్ చేయనున్నారు. ఒక విద్యార్థికి దాదాపు 20 నుండి 25 నిమిషాల వరకు సమయం పడుతుందని, అలా వారి క్లస్టర్ పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో సర్వే చేయనున్నారు. ఈ సర్వే ముగిసిన తర్వాత ఆ రిపోర్టు ఆధారంగా విద్యార్థులకు వంద రోజులు యాక్షన్ ప్లాన్ అమలు చేయాలా? వద్దా? అని ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. ఈ సర్వే జిల్లాలో సోమవారం నుండి ప్రారంభం అయింది. ఈ సర్వే ఎప్పటికీ పూర్తి అవుతుందో తెలియాల్సి ఉంది. అయితే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో బేస్ లైన్ అసెస్మెంట్ సర్వే చేయాలని ప్రభుత్వం నిర్ణయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు స్వాగతిస్తున్నారు.



కళ్యాణదుర్గం పోర్ట్ ప్రైమరీ స్కూల్‌లో సర్వే చేస్తున్న దృశ్యం

**సోమవారం నుండి సర్వే మొదలైంది : డీఈఓ ఎం.ప్రసాద్ బాబు**

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న 1 5 తరగతుల విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారో అనే తెలుసుకోవడానికి ప్రభుత్వం బేస్ లైన్ అసెస్మెంట్ సర్వే ను నిర్వహిస్తుంది. ఈ సర్వే జిల్లాలోని 135 క్లస్టర్‌లో జరుగుతుంది. సోమవారం నుండి సర్వే మొదలైంది. ఒక క్లస్టర్‌కి ఒక డైట్ కళాశాల విద్యార్థి, సీఆర్పీ ను మ్యాపింగ్ చేశాము. ఈ బృందాలు సర్వే చేసి వెంటనే వివరాలను లీప్ యాప్ లో అప్లోడ్ చేస్తారు. సర్వే ముగిసిన తర్వాత దాని ఆధారంగా ప్రభుత్వం విద్యార్థులు బాగా చదవడానికి చర్యలు తీసుకోనుంది.

## ఎమ్మెల్యే సురేంద్ర బాబు చొరవతోనే భైరసముద్రం చెరువుకు జలకళ

### అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించారు
### ప్రభుత్వం చేసే మంచి పనులను అభినందించాలి
### బీటీపీ కాలువ ప్రవాహాన్ని పరిశీలించిన టీడీపీ కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు

బ్రహ్మసముద్రం నవంబర్ 25 ప్రభాతవార్త


భైరసముద్రం చెరువును పరిశీలిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్ర బాబు ప్రత్యేక చొరవ, అధికారు లతో జరిపిన సంప్రదింపుల వల్లే నేడు భైర సముద్రం చెరువు కు బీటీపీ జలాలు వచ్చాయని టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు పేర్కొన్నారు. మంగళవారం ఆయన భైరసముద్రం గ్రామంలో బీటీపీ కాలువ ద్వారా చెరువుకు నీరు వస్తున్న ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పాలబండ్ల శ్రీరాములు మాట్లాడుతూ భైరసముద్రం చెరువుకు నీరు అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే సురేంద్ర బాబు స్వయంగా అధికారులతో మాట్లాడి, నీటిని చెరువులోకి విడుదల చేయించారని తెలిపారు. ఎమ్మెల్యే కృషి ఫలితంగానే కాలువ ద్వారా నీరు పరవళ్లు తొక్కుతూ చెరువుకు చేరుతోందన్నారు. రైతుల మేలు కోసం ప్రభుత్వం, ఎమ్మెల్యే చేస్తున్న ఇటువంటి మంచి పనులను ప్రతిపక్షాలు కూడా గమనించి అభినందించాలని, అనవసర విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. చెరువు నిండుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రభావతి, తీలీవిలి అడ్వైజరీ కమిటీ సభ్యుడు అమర రామ్మోహన్, భైరసముద్రం ఆయకట్టు ఛైర్మెన్ వెంకటేశులు, లక్ష్మన్న, మాజీ ఎంపీటీసీ లింగన్న,సిద్ధప్ప, మండల ప్రధాన కార్యదర్శి తలారి భీమప్ప, సింగిల్ విండో ప్రెసిడెంట్ అంకె ఓబులేసు, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కురు గౌడ, గ్రామ కమిటీ అధ్యక్షులు కురు మల్లి, సర్పంచ్ వనిత మల్లికార్జున, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖాతా దారులకు మరిన్ని ఉత్తమ సేవలు అందిద్దాం లీడ్ బ్యాంకు మేనేజర్

రాయదుర్గం నవంబర్ 25ప్రభాతవార్త



మాట్లాడుతున్న మేనేజర్

నియోజకవర్గం పరిధి బ్యాంకు లలో ఖతదారులకు మరిన్ని ఉత్తమ సేవ లు అందించాలని లీడ్ బ్యాంకు మేనేజ ర్ నరేష్ కుమార్ పేర్కొన్నారు మంగళవారం రాయదుర్గం పట్టణం ఎంపిడిఓ కార్యాలయం నందు మీటింగ్ హాల్ లో ఎల్డిఎం నరేష్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జాయింట్ మండల్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఐకెపి వెలుగు బ్యాంక్ లింకేజ్ యాంకర్ పర్సన్ సుభద్రమ్మ, మెప్మా కోఆర్డినేటర్ నారాయణ రెడ్డి, ఏపిఎం ఆంజనేయులు, వివిధ బ్యాంక్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్డిఎం మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ల ప్రాయోజిత స్కీములు, వ్యవసాయ, మహిళా సంఘాల లోన్ లపై సమీక్షించారు. ఆయా బ్యాంక్ మేనేజర్ లకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## వ్యవసాయ అధికారి రైతులకు ఆదాయ వనరులు పెంచే విధానాన్ని నేర్పించాలి ; తెదేపా కన్వీనర్ వన్నారెడ్డి

కనేకల్లు నవంబర్ 25 ప్రభాతవార్త

రైతులు తమ పొలాలపై పెట్టుబడులు తగ్గించుకొని ఆదాయం వచ్చే విధంగా చూసుకోవాలని కనేకల్ మండల రైతులకు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ వన్నారెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా రైతులతో కన్వీనర్ వన్నారెడ్డి మాట్లాడుతూ రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు కణేకల్ మండలం, కణేకల్ మేజర్ పంచాయితీ, మారేంపల్లి గ్రామంలో, వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చామన్నారు. రైతులు పెట్టుబడి తగ్గించుకుని, దిగుబడి మరియు ఆదాయం పెంచుకునే విధంగా సలహా సూచనలు తీసుకుని, దానికి అనుగుణంగా అధికారులు ప్రణాళికలు రూపొందించి రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. మాట చెప్పిన విధంగా అన్నదాత సుఖీభవ కూడా రెండవ విడత లో భాగంగా రైతుల ఖాతాల్లోకి 7వేలు రూపాయలు జమ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జగదీష్ బాబు , మాజీ కన్వీనర్ లాలెప్ప క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద రాజులు మార్కెట్ యార్డ్ సభ్యులు చాంద్ భాష చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ ఆంధ్ర ప్రగతి బ్యాంకు అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా వెంకటేశులు చౌదరి దత్త వరుణ్ కవిటి మాబు తదితరులు పాల్గొన్నారు

## రిలే నిరాహార దీక్షలో ఉన్న శ్రీరామరెడ్డి కార్మికులకు అన్నదానం

కళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 25 ప్రభాతవార్త


కార్మికులకు భోజన వసతి కల్పిస్తున్న చెలిమప్ప

నియోజకవర్గ కేంద్రం కళ్యాణదుర్గం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే దీక్ష చేపట్టిన శ్రీరామరెడ్డి కార్మికులకు మంగళవారం ఎస్సీ ఎస్టీ జేఏసీ తాలూకా అధ్యక్షు లు చెలిమప్ప భోజన వసతి (అన్నదానం) కల్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మధ్యతరగతి కుటుంబాలకు చెందిన కార్మికులు కావడంతో పండుగ వేళ దినసరి రోజు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు సమస్యలతో సతమతమవుతున్నారు. కాంట్రాక్ట్ ఒప్పందాలపై ప్రభుత్వం జిల్లా కలెక్టర్ సకాలంలో స్పందించి శ్రీరామ రెడ్డి మంచినీటి పథకం కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మంచినీటి సరఫరా ప్రజలకు సకాలంలో అందకుండా పోతే సమస్యలు భారీగా ఉత్పన్నమవుతావని అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయన సూచించారు.

## ఉండబండ కరకముక్కల గ్రామాల్లో రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం.

విడపనకల్లు నవంబర్ 25 ప్రభాతవార్త


రైతులతో చర్చిస్తున్న వ్యవసాయ అధికారి పెన్నయ్య

విడపనకల్లు మండలం ఉండబండ కరకముక్కల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం. రైతుకు వ్యవసాయ రంగంలో మెలుకుల తోపాటు వారి అభివృద్ధికి కావలసిన పథకాలను. ప్రకృతి వ్యవసాయంలో ఉన్న లాభాలను రైతులకు వివరించడం జరిగినది. అదే విధంగా 90 సబ్సిడీ పై డ్రిప్పు మరియు స్ప్రింక్లర్స్ ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పెన్నయ్య, చికన్నా రైతులు పాల్గొన్నారు.

## 27న మహా కుంభాభిషేకం

### నేటి నుంచి వేడుకలు

హిందూపురం నవంబర్ 25 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోనే ఎత్తైన శివలింగం ఉన్న అచల గురు ఆశ్రమంలోని అచలేశ్వర దేవాలయం మహాకుంభాభిషేక వేడుకలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తొలిరోజు మహాగణపతిపూజవివిధ హోమా లు నిర్వహించనున్నారు. 27వ తేదీ మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు ఈ వేడుకలకు హాజరై మహాదేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

## 8మంది సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

కంబదూరు, నవంబర్ 25, ప్రభాతవార్త


షోకాజ్ నోటీసులు జారీచేసిన అధికారిక పత్రం

కంబదూరు మండలం గొల్లపల్లి గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న 8 మంది సచివాలయ సిబ్బందికి సోకాస్ నోటీసులు జారీ చేసినట్లు ఎంపీడీవో సూర్యనారాయణ తెలిపారు. మంగళవారం రోజున మధ్యాహ్నం 12 గంటలైన సచివాలయ సిబ్బంది విధులకు హాజరు కాకుండా, ప్రజలకు అందుబాటులో లేనందున చర్యలు తీసుకున్నట్లు ఎంపీడీవో వెల్లడించారు. మూడు రోజుల లోపల సచివాలయ సిబ్బంది తమ సంజాయిసిని లి ఖితపూర్వకంగా మండల పరిషత్ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. సచివాలయ ఉద్యోగులు సక్రమంగా విధులకు హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించినప్పటికీ వారు సమయపాలన పాటించకపోవడం గమనార్హం. పాళ్ళురు సచివాలయాన్ని తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించినట్లు ఎంపీడీవో తెలియజేశారు.

## గంగవరం, శీర్పిల్లో రైతన్న మీకోసం కార్యక్రమం

బెలుగుప్ప, నవంబర్ 25 ప్రభాతవార్త


కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలో "రైతన్న మీకోసం" కార్యక్రమంలో భాగంగా గంగవరం, శీర్పి గ్రామాల్లో కృష్ణ తేజ, ఉద్యాన అధికారి కళ్యాణదు ర్గం, యుగంధర్, ఉద్యాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం వారు, అరటి తోటల్లో క్షేత్రస్థాయిలో పర్య టించారు. ఉద్యాన అధికా రి, కృష్ణ తేజ మాట్లాడు తూ.. అరటి రైతులకు నాణ్యతతో కూడిన పంట రావడానికి పాటించాల్సి న జాగ్రత్తలు, సూచనలు వివరించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఉద్యాన రైతు సద్వినియోగం చేస్కుకోవాలని కోరారు. అనంతరం యుగంధర్, ఉద్యాన శాస్త్రవేత్త అరటి పంటలోని సస్యరక్షణ చర్యలు చీడపీడల గురించి రైతులకు సలహాలు,సూచనలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది, అరటి దళారులు, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా సమర్థులైన నాయకత్వాన్ని సూచించండి

### ఏఐసీసీ పరిశీలకులు పరమేశ్వర నాయక్

కళ్యాణదుర్గం నవంబర్ 25 ప్రభాతవార్త


కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఏఐసీసీ అబ్జర్వర్ పరమేశ్వర్ నాయక్

అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పద వికి సమర్థులైన నాయకత్వాన్ని న్ రా చి ం చా ల ని ఏఐసీసీ పరిశీలకు లు మాజీ మంత్రి పరమేశ్వర నాయ క్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం కళ్యాణదుర్గం పట్టణములోని షాదీ ఖానా సమావేశ భవనంలో నియోజకవర్గ ఇన్చార్జ్ రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సంస్థాగత నిర్మాణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో సేవలను అందించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పేదరిక నిర్మూలన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేసిందని దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంలో నెహ్రూ కుటుంబం స్వాతంత్రోద్యమ కాలము నుండి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పనిచేశారని అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీని రానున్న రోజుల్లో క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయడానికి సంస్థాగతంగా నిర్మాణ కార్యక్రమాన్ని పార్టీ చేపట్టిందని ఇందులో భాగంగానే జిల్లా అధ్యక్ష పదవిని ఎంపిక చేయడానికి నియోజకవర్గాల వారీగా కార్యకర్తల అభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈపీసీసీ పరిశీలకులు రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య భద్రంగా క్షేత్రస్థాయిలో కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా సమర్థులైన నాయకత్వాన్ని అందించేందుకు సంస్థ గత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య భద్రంగా క్షేత్రస్థాయిలో కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా సమర్థులైన నాయకత్వాన్ని అందించేందుకు సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. కనుక కార్యకర్తలు నిర్భయంగా ఎవరినైతే జిల్లా అధ్యక్ష పదవికి నియమిస్తే పార్టీ కార్యక్రమాలు సమర్థవంతంగా నెరవేరుస్తారో అలాంటి వారి పేర్లను అబ్జర్వర్లకు వ్యక్తిగతంగా సూచించాలని పేర్కొన్నారు. ఏ పిసిసి పరిశీలకులు షేక్ అల్లా ప్రకాష్ పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరయ్య చౌదరి తిమ్మప్ప చౌదరి నియోజకవర్గ వ్యాప్తంగా వచ్చిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఒక ప్రత్యేక గదిలో రహస్యంగా కార్యకర్తల అభిప్రాయాలను ఈఐసిసి పరిశీలకులు పరమేశ్వర్ నాయక్ నమోదు చేశారు.

## గలిబిపల్లిలో రైతన్న మీకోసం కార్యక్రమం

లేపాక్షి, నవంబర్ 25 ప్రభాతవార్త


కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

మండల పరిధి లోని గలిబిపల్లిలో టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి శ్రీలత మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. రైతులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏ శ్రీనివాసరావు, వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ బేవనల్లి ఆనంద్, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ అశ్వత్థరెడ్డి, నరసింహప్ప, సిటీ ఆంజనేయులు, ప్రభాకర్‌రెడ్డి, గలిబిపల్లి శివశంకర్, షేక్షావలి, నాయకులు అంగడి అంజి, గోవిందు, డిష్ మంజు, నరసింహమూర్తి, రాజన్న, గంగిరెడ్డి, నరసింహారెడ్డి, దావూద్‌బాష, విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## చోళసముద్రంలో మాజీమంత్రి ఉషాశ్రీచరణ్

లేపాక్షి, నవంబర్ 25 ప్రభాతవార్త


ఉషాశ్రీచరణ్‌కు పుష్పగుచ్ఛం అందచేస్తున్న

లేపాక్షి మండల పరిధిలోని చోళస ముద్రం గ్రామంలో ఎంపిపి వెంకట రత్నమ్మ, మాజీ వైకాపా కన్వీనర్ నారాయణస్వామి గృహానికి మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్ మంగళవారం విచ్చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్ ఎంపిపి వెంకటరత్నమ్మ నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై కుటుంబసభ్యులను ఆశీర్వదించారు. అనంతరం పార్టీ స్థితిగతులపై నారాయణస్వామితో చర్చించారు. ఈ కార్యక్రమంలో చోళసముద్రం సర్పంచు నందిని, జెడ్పిటిసి బాణాల శ్రీనివాస్‌రెడ్డి, వైకాపా నాయకులు జికె ప్రభాకర్, కొండూరు అశ్వత్థ, నాయనపల్లి వైఎస్ తిప్పన్న, నాయకులు ఎర్రబల్లి మంజునాథ్‌రెడ్డి, శెట్టిపల్లి జగన్‌మోహన్‌రెడ్డి, కానిశెట్టిపల్లి నరసింహారెడ్డి, నాగేపల్లి శంకర్‌రెడ్డి, సిరివరం బాలు, గోపాల్‌రెడ్డి, కోడిపల్లి లక్ష్మినారాయణరెడ్డి, ఎర్రపారెడ్డి, నరసింహారెడ్డి, వడ్డిపల్లి శీనా, స్థానిక నాయకులు క్రిష్టప్ప, మోహన్, తిప్పన్న, ఎస్.నరేష్, వెంకటేష్, పి.నాగరాజు, ఇ.అంజి, రాము, అనిల్ కుమార్, అశోక్, శ్రీనివాసులు, మంజు. తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుడు మృతి నివాళులు అర్పించిన ఈరలక్కప్ప

గుడిబండ నవంబర్ 25 ప్రభాతవార్త


నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని తిమ్మాలాపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సివి సీనియర్ దళిత నాయకుడు నరసిం హప్ప గుండెపోటుతో మంగళవారం ఉద యం మరణించాడు. విషయం తెలుసు కున్న మడకశిర వైఎస్‌ఆర్సిపి సుమన్వయకర్త ఈరలక్కప్ప మృతుడికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తదనంతరం కుటుంబ సభ్యులను ఓదా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీకు మీ కుటుంబానికి అండగా ఉంటుందని అద్వర్యం పడవద్దని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ డీలర్ హనుమంతరాయప్ప, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## కప్పేసిన పొగ మంచు దుప్పటి

కంబదూరు, నవంబర్ 25, ప్రభాతవార్త


చెక్ పోస్ట్ వద్ద పొగ మంచు అలుముకున్న దృశ్యం

కంబదూరు మండల కేంద్రం చెక్ పోస్ట్ సమీపం లోని ప్రధాన రహదారిని మంగళవారం పొగ మంచు దుప్పటి కప్పేసింది. తెల్లవారు జామున నాలుగు గంటల నుంచి ఉదయం ఏడు గంటల వరకు మంచు దట్టంగా కురిసింది. పావుగడకు వెళ్లే రహదారిని మంచు దుప్పటి అలముకోవడంతో ప్రకృతి ప్రేమికులు మంచు అందాలను ఆస్వాదించారు. కురిసిన పొగ మంచుకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఎదురుగా వస్తున్న వాహనాలు కనబడకపోవడంతో లైట్లు వేసుకుంటూ ప్రయాణించారు.

## రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలలో విద్యార్థినికి వెండి పతకం

వజ్రకరూరు నవంబర్ 25 ప్రభాతవార్త


విద్యార్థిని, తల్లిని సన్మానిస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందం

మండలంలోని చిన్నహోతురు జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చ విద్యార్థిని వైష్ణవి రాష్ట్రస్థాయి అండర్ 19 రగ్బీ పోటీలలో పాల్గొని రజత పతకం సాధించినట్లు పీడీ ప్రభాకర్ తెలిపారు. ఈ నెల 23 నుండి 24 వరకు కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలలో అనంతపురం జిల్లా తరఫున పాల్గొని కృష్ణా,ప్రకాశం, గుంటూరు జిల్లా జట్లపై అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అనంతపురం జిల్లాను రెండవ స్థానంలో నిలిపారు. ఇందులో ముఖ్య పాత్ర పోషించిన వైష్ణవికు రజిత పతకం అందించారు. విద్యార్థినితోపాటు తల్లి చిట్టెమ్మను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు.

## గంగలాపురం వంతెన పూర్తి అయ్యేనా?

### ఏళ్లు గడుస్తున్న నూతన వంతెనకు మోక్షం ఏది
### ఆలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్లు
### ఈ ఏడాది అయినా పూర్తి అయ్యేనా

కనేకల్లు నవంబర్ 25 ప్రభాతవార్త


వంతెనకు మరమ్మతులు చేస్తున్న జెసిబి

కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ చిక్కనేశ్వర వడియా రూ చెరువుకి ఆను కొని ఉన్న కనేకల్ నుండి గంగలాపు రం రచ్చు మర్రి గ్రామాలకు వెళ్లే వంతెన ప్రమాదం అంచనా ఉంది ఇది పురాతన వంతెన కావడంతో పిల్లర్లు చీలి కులడానికి సిద్ధంగా ఉంది ఇప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు భయాందోళనతో ఉన్నారు. ఇప్పుడు వరి కోత సీజన్ కావడం వలన వంతెన పక్కనే చాలా వరి పొలాలు ఉండటం వలన రైతులకు చాలా ఇబ్బందికరంగా మారింది. 100 మీటర్లు కనేకళ్ళు కు రావాలంటే దాదాపు తొమ్మిది కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుంది. ఎన్నేళ్లు గడుతున్న నూతన వంతెన పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే తయారయింది ఇప్పటికైనా సంబంధిత కాంట్రాక్టర్లు నూతన వంతెనను ఈ ఏడాది నా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు పడకుండా వారి ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత ఎంతైనా ఉంది.

## మట్కా బీటర్ అరెస్ట్ - రూ.8,100 స్వాధీనం

యాడికి, నవంబర్ 25 ప్రభాతవార్త

యాడికిలో మట్కా నిర్వహిస్తున్న వ్యక్తిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు సిఐ ఈరన్న తెలిపారు. మట్కా నిర్వహిస్తున్నాడన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి మట్కా బీటర్ నల్లబోతుల రాజశేఖర్‌ను అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 8,100 రూపాయల నగదు, మట్కా చీటీలను స్వాదీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యాడికి మండల పరిధిలో ఎవరైనా మట్కా వ్రాసినా, పేకాట ఆడినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు, గొడవల గురించి సమాచారము తెలిసిన వెంటనే డయల్ 100కు గాని, యాడికి పోలీసులకు తెలియచేయాలని సిఐ పేర్కొన్నారు.

## దేశ సమైక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్‌పటేల్

గుంతకల్లు, నవంబర్ 25 ప్రభాతవార్త


కార్యక్రమంలో మాట్లాడుతున్న గుమ్మనూరు నారాయణస్వామి

సర్దార్ వల్లభాయ్‌పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక అని టిడిపి మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. మంగళ వారం వల్లభాయ్‌పటేల్ 150వ జయంతి వారోత్సవాల్లో భాగం గా ఐక్యత ర్యాలీ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి నారాయణస్వామి మాట్లాడుతూ భారత మొదటి హోమ్ మంత్రిగా పనిచేసిన సర్దార్ వల్లభాయ్‌పటేల్ ఉక్కు సంకల్పంతో ముందుకెళ్లాడన్నారు. దేశాన్ని ముక్కలు కాకుండా చాకచక్యంతో కాపాడారని కొనియాడారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆత్మ నిర్బర్ భారత్ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు జెండా ఊపి ఆయన ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సిఐ మనోహర్, ఆ నలుగురు సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్, మై భారత్ ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు జీవన్‌కుమార్, జయమారుతి, నాయకులు రాయల్ రంగా, ఎస్‌కేపి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మయ్య, సేవా సమితి సభ్యులు కేశవ, చక్రి, తదితరులు పాల్గొన్నారు.

## చట్ట ప్రకారం విగ్రహ ప్రతిష్ఠాపనకై చర్యలు తీసుకోండి - తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

లేపాక్షి, నవంబర్ 25 ప్రభాతవార్త


పరిశీలిస్తున్న తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

మండల పరిధిలోని గొంగ టిపల్లి గ్రామంలో పోరంబోకు స్థలంలో వాల్మీకి విగ్రహం ఏర్పాటుపై ఇరువర్గాల మధ్యన అభ్యంతరాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో లేపాక్షి మండల తహశీల్దార్ సౌజన్యలక్ష్మి గొంగటిపల్లి గ్రామాన్ని సందర్శించారు. వాల్మీకి విగ్రహం ప్రతిష్ఠాపనలో నెలకొన్న అభ్యంతరాలపై పోలీసులు, పంచాయతీ అధికారులు, రెవిన్యూ సిబ్బందితో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి సమీక్షించారు. చట్ట ప్రకారం విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను తహశీల్దార్ ఆదేశించారు.

## చట్టాలపట్ల అవగాహన పెంచుకొని రక్షణ పొందండి

### -న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మెన్ డి.దుర్గాకళ్యాణి

ఉరవకొండ, నవంబరు 25 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మెన్, జడ్జి డి.దుర్గా కళ్యాణి


హాజరైన మహిళలు

మహిళలు చట్టాలపట్ల అవగాహన పెంచుకొని రక్షణ పొందవచ్చని మండ ల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మెన్, స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి డి.దుర్గా కళ్యాణి అన్నారు. ఇంటర్నేషనల్ డే ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ వయోలెన్స్ ఎగినెస్ట్ ఉమెన్ సందర్భంగా మహిళలపై జరుగుతున్న హింసపై పట్టణంలోని వెలుగు కార్యాలయంలో సమావేశం జరుగగా జడ్జి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించిన న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మెన్ డి.దుర్గాకళ్యాణి మహిళల హక్కులు, రక్షణ చట్టాల గూర్చి అవగాహన కల్పించారు. ఫోక్సో యాక్ట్ 498ఎ, ఆస్తిలో మహిళలకు వాటాలు, ఛైల్డ్ మ్యారేజెస్, గృహహింస, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, పని ప్రదేశంలో లైంగిక వేదింపులు తదితర అంశాలను వివరిస్తూ వాటి నుండి రక్షణ, న్యాయం పొందడానికి అమలులో ఉన్న చట్టాల గూర్చి వివరించారు. మహిళలు ఎక్కడైనా, ఏదైనా సమస్యలు ఎదుర్కొంటుంటే మండల న్యాయ సేవాధికార కమిటీను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం శివయ్య పాల్గొన్నారు.

## భీమిరెడ్డి కార్తికరెడ్డికి అశ్రునివాళి

బెలుగుప్ప, నవంబర్ 25 ప్రభాతవార్త


నివాళులు అర్పిస్తున్న దృశ్యం

బెలుగుప్ప మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ ప్రియాంక ఆధ్వ ర్యంలో వైద్యాధికారి డా. కార్తిక్‌రెడ్డికి ఘనంగా అశ్రుని వాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి పెద్దన్న అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి మల్లికార్జునలు సైతం పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2019 నుంచి 2024 వరకు మొదటి సారిగా బెలుగుప్ప మండలానికి వైద్యాధికారిగా పని చేశారు. ఈ ఆరు సంవత్సరాల నుంచి మండలంలో ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందించి జిల్లా స్థాయిలో 3వ స్థానంలో బెలుగుప్ప మండలాన్ని నిలబెట్టారన్నారు. మండల ప్రజలు నుంచి ఆయన సేవలకు మన్ననలు పొందారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన వారందరికీ వైద్యసేవలు అందించి మంచి పేరు తెచ్చుకున్నారు. వీరితోపాటు పలువురు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, రాధకృష్ణ, సర్పంచు సాలిబాయి, శ్రీనివాస విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, నారాయణస్వామి, ఎంపిహెచ్ఈఓ విజయ్‌కుమార్, సూపర్‌వైజర్ వెంకటరమణ, సిహెచ్ఓ పద్మావతి, డాక్టర్లు నర్సులు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## దొంగలించిన గణపతి ఆచూకీ ఇంత వరకు లేదే..!

అగళి, నవంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళి శంకరేశ్వర స్వామి దేవాలయం వద్ద ఉన్న గణపతి దేవస్థానంలో పెద్ద రాతి విగ్రహాన్ని దొంగలు దొంగిలించి నెలలు గడుస్తున్నా ఇంత వరకు దాని ఆచూకీ తెలియకపోవడంతో మండల ప్రజలు ఈ విషయమై చర్చించుకుంటున్నారు. గతంలో సైతం ఈ దేవాలయం వద్ద చిన్న గణపతి రాతి విగ్రహాన్ని ఎత్తుకెళ్లారని, శంకరేశ్వరస్వామి దేవాలయం వద్ద గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపారని, తవ్వకాలు జరుపుతున్నప్పుడు పాము కనిపించడంతో ఒకసారి గుప్త నిధుల తవ్వకం దారులు పలాయనం చిత్తగించారు. మరోసారి తవ్వకానికి వచ్చిన వారిపై కేసులు కూడా నమోదయ్యాయి. శంకరేశ్వర దేవాలయంతోపాటు పక్కనున్న విఘ్నేశ్వర స్వామి దేవాలయంపై కూడా గుప్త నిధుల తవ్వకం దారుల కన్ను పడింది. విగ్రహాన్ని ఎత్తుకెళ్లి దాదాపు 40 రోజులు అవుతున్నా ఇంత వరకు దాని ఆచూకీ తెలియకపోవడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు వారు చొరవ తీసుకుని దొంగలించిన గణపయ్యను దొంగల నుంచి పట్టుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా కలెక్టర్‌ని మర్యాదపూర్వక కలిసిన సమాచార హక్కు జిల్లా అధ్యక్షులు ఎ.హౌన్నూరప్ప

అనంతపురం, నవంబర్, 25 ప్రభాతవార్త బ్యూరో


కలెక్టర్ ఓ.ఆనంద్‌ని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరై సమాచార హక్కు పరిరక్షణ సంఘం కార్యకర్తలను చైతన్య పరచావలసిందిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ని మంగళవారం సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.హోన్నూరప్ప ఉపాధ్యక్షులు కోటేగంటి నబి రసూల్, డాక్టర్ ఏ.రామలింగమయ్య, అనంతకుమారి కలెక్టర్‌ని వారి చాంబర్‌లో కలిసి ఆహ్వానించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని అన్ని కార్యాలయాలకు సంబంధించిన చిరునామాలు అధికారి పేరు హోదా ఫోన్ నెంబర్ గల బోర్డులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్రదర్శించుటకు అనుమతి కోరగా అందుకు సంబంధించి ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌కు బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ గారిని శాలువాతో సన్మానించారు.

## ఎమ్ఈవోలు తరచూ భవిత కేంద్రాలను సందర్శించాలి



మాట్లాడుతున్న సమగ్ర శిక్ష ఎపిసి శైలజా

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త

మండల విద్యాశాఖాధికారులు భవిత కేంద్రాలను కూడా సందర్శించి, సూచనలు చేస్తూ ఉండాలని జిల్లా సమగ్ర శిక్షా ఎపిసి శైలజ అన్నారు. ప్రాంతీయ శిక్షణా కేంద్రం, కొర్రపాడులో సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఎమ్ఈవోలకు ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్ యాక్టివిటీస్ అనే అంశం పై ఒకరోజు శిక్షణా తరగతులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు సమగ్రశిక్షా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. భవిత కేంద్రాలను కూడా ఎమ్ఈవోలు విజిట్ చేసి, సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ రామచంద్ర, వేణుగోపాల్, డివైఈవోలు మల్లారెడ్డి, శ్రీనివాసరావు, మేనేజర్ రజిత, అనిల్ కవిత, ఫణిరాజ్, చంద్రశేఖర్, నారాయణస్వామి పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త



క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురంలోని ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన ఇటుకలపల్లిలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం విజయవంతంగా కొనసాగుతోంది. దీనిలో భాగంగా రెండవ రోజైన మంగళవారం క్లీన్ అండ్ గ్రీన్, చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ప్రోగ్రాం ఆఫీసర్ బాబా ఫకృద్దీన్ పర్యవేక్షణలో మొత్తం 50 మంది వాలంటీర్లు (31 మంది బాలికలు, 19 మంది బాలురు) ఉత్సాహంగా పాల్గొన్నారు. వాలంటీర్లు ఎంతో శ్రమించి గ్రామంలోని ఆలయ పరిసరాలు, పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. విద్యార్థుల కృషితో ఆయా ప్రాంతాల రూపురేఖలు మారి, పరిశుభ్రంగా తయారయ్యాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల, ఆలయ ఆవరణంలో మొక్కలు నాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో వాలంటీర్లు కృషి అమితమైనది వారు ప్రశంసిం చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.వేంకటేశ్వరరావు, సురేంద్ర పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సోషల్ ఆడిట్ సమావేశం


జిల్లా స్థాయి సోషల్ ఆడిట్ సమావేశానికి హాజరైన దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త

ఆర్‌టిసి రీనల్ ట్రైనింగ్ సెంటర్, ఎస్ఈఐఎంఎటి, కొర్రపాడులో అందరు సిఆర్ఎంటిలకు సోషల్ ఆడిట్ మీద ఒక రోజు ట్రైనింగ్ నిర్వహించారు. రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన 6 గురు సిఆర్ఎంటిలు అన్ని మండలాల నుండి వచ్చిన సిఆర్ఎంటిలకు సోషల్ ఆడిట్ మీద ఒక రోజు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎపిసి శైలజ, డివైఈఓలు శ్రీనివాసరావు, మల్లారెడ్డి, సిఎంఓ చంద్రశేఖర్, ఎఎంఓ వేణుగోపాల్, ఎఎంఓ నారాయణస్వామి, కోర్స్ కో ఆర్డినేటర్లు రఘు, శేషగిరి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అరుణ్ ఐస్‌క్రీమ్ అద్భుతమైన ఐస్‌క్రీమ్ దోనట్‌ల ప్రారంభం

అనంతపురం కల్చరల్, నవంబర్ 24 ప్రభాతవార్త

ఈ సీజన్‌లో అరుణ్ ఐస్‌క్రీమ్స్ నిజమైన పాలు, క్రీమ్‌తో తయారు చేసిన



ఐస్‌క్రీంల శ్రేణికి పేరుగాంచిన కాసాటా స్లైస్, ఐకోన్, ఐబార్, స్పైరల్, బైట్స్, బాల్ ఐస్‌క్రీం, ఐస్‌క్రీం శాండ్‌విచ్, పుషప్ కాటన్ క్యాండీ వంటి ఐకానిక్ ఉత్పత్తులతో పాటు, దాని ప్రియమైన విందుల శ్రేణికి కొత్త చేరికగా అరుణ్ ఐస్‌క్రీమ్ దోనట్ను పరిచయం చేసింది. ఈ తాజా ఆవిష్కరణ ఐస్‌క్రీమ్‌ల ప్రపంచానికి ఉత్సాహభరితమైన కొత్త మలుపును అందిస్తోంది. రిఫ్రెష్‌గా, ఉల్లాసభరితంగా, పూర్తిగా ఆస్వాదించదగిన దాన్ని కోరుకునే వినియోగదారులను ఆకర్షించేందుకు రూపొందించిన ఈ చిన్న బైట్‌సైజు ఆనందం సరదా, రుచికరమైన అనుభూతిని కలిపి అందిస్తుంది. అరుణ్ ఐస్‌క్రీమ్స్ నుండి ఇటీవలి ప్రయోగం అన్ని వయసుల వారిని ఆకర్షించే క్లాసిక్ ట్రీట్స్‌ను పునఃరూపకల్పన చేయడం, కొత్త క్రాఫ్టింగ్ అనుభవాలను అందించడంలో నిబద్ధంగా ఉంది. దాని ధోరణిఆధారిత ఆవిష్కరణ మరియు స్థిరమైన నాణ్యతతో, ఈ బ్రాండ్ తరతరాల కుటుంబాలను సంతోషపరచడంలో, యువ ప్రేక్షకులతో లోతుగా కనెక్ట్ అవ్వడంలో నిబద్ధతగా కొనసాగుతోంది. కీలక ప్రాంతాల్లో నిర్వహించిన మార్కెట్ ట్రయల్స్‌లో వినియోగదారుల నుంచి అఖండమైన సానుకూల స్పందన లభించింది. వారు ఐస్‌క్రీం దోనట్ యొక్క ప్రత్యేక రుచి కలయిక, క్రీమీ టెక్స్చర్, ఆకర్షణీయమైన ప్రదర్శనను ఎక్కువగా ప్రశంసించారు. సరైన మోతాదులో కలపబడి తయారుచేయబడిన, ఆకట్టుకునే రుచిగా గొప్ప ఆనందాన్ని ఇచ్చే అరుణ్ ఐస్ క్రీమ్ దోనట్ ఎప్పుడైనా తినదగిన పరిపూర్ణ ట్రీట్ పార్టీలు, కుటుంబ సమావేశాలు లేదా వారాంతపు కోరికలను సరదాగా, కొత్త రూపంలో తీర్చడానికి ఉత్తమమైనది. రూ.10 ధరకు అరుణ్ ఐస్ క్రీమ్ దోనట్స్ బెల్జియన్ చాక్లెట్ కుకీ ఎన్ క్రీమ్ వేరియంట్లలో/రుచులలో అన్ని హెచ్ఎపి డైలీ అరుణ్ ఐస్ క్రీమ్ రిటైల్ అవుట్‌లెట్‌లలో లభిస్తాయి.

## ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి అర్బన్ నియోజకవర్గ సమస్యలు

**- సీఎం చంద్రబాబును ప్రత్యేకంగా కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి - అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం ఇతర అభివృద్ధి పనులపై వినతి**
**- మంత్రులు నిమ్మల, గొట్టిపాటి రవికుమార్‌లను కలిసిన దగ్గుపాటి - ప్రభుత్వాసుపత్రి సమస్యలు పరిష్కరించాలని డిఎంఈకి ఎమ్మెల్యేకు విజ్ఞప్తి**

అనంతపురం నవంబర్ 25 ప్రభాతవార్త


ముఖ్యమంత్రిని కలిసి సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్యే దగ్గుబాటి

నియోజకవర్గంలో సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం సాయంత్రం విజయవాడలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే దగ్గుపాటి చంద్రబాబు ప్రత్యేకంగా కలిశారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి చర్చించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం గురించి చర్చించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి డిపిఆర్ లు కూడా సిద్ధం చేశారని.. ప్రజల ఇబ్బంది దృష్ట్యా వీటికి వెంటనే నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వీటిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గంలో పార్టీ వ్యవహారాల గురించి కూడా సీఎం ఆరా తీశారు. నూతన కమిటీల ఏర్పాటు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు వంటి వాటి గురించి చర్చించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్ లను కూడా ప్రత్యేకంగా కలిశారు. విజయవాడలో మంత్రి నిమ్మలను కలిసి.. నడిమి వంక మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. నడిమి వంక, మరువ వంకకు నిధులు కేటాయించాలని కోరారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన నివేదికలు కూడా ఇచ్చినట్లు చెప్పారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న విద్యుత్ సమస్యల గురించి మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు విన్నవించారు. ఇరువురు మంత్రులు సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ఆ తర్వాత జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను డి.ఎం.ఈ దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ రఘునందన్ ని కలిశారు. ప్రస్తుతం ప్రభుత్వాసుపత్రిలో 2000 మందికి పైగా ఓపి, 1200 కు పైగా ఐపి పేషెంట్లు ఉన్నారని.. కానీ 560 బెడ్లకు మాత్రమే బడ్జెట్ వస్తోందని వివరించారు బెడ్ల సంఖ్యను పెంచి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటేషన్ వర్కర్ల సమస్యలు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. కార్మికులు గత కొన్ని రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారని.. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిఎంఈ దృష్టికి తీసుకెళ్లారు. డీఎంఈ కూడా దీనిపై సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## ఎస్.ఆర్.ఐ.టి.కి మరో ప్రతిష్టాత్మక గుర్తింపు



మీడియా సమావేశంలో మాట్లడుతున్న కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి

**- ఎన్‌బిఎ టైర్ I గుర్తింపు సాధించిన ఎస్ఆర్ఐటి**
**- ఐదు బి,టెక్ కోర్సులకు ఎన్‌బిఎ టైర్ I గుర్తింపు**
**- ఎస్ఆర్ఐటికి జాతీయ ప్రమాణాల మండలి టైర్ I గుర్తింపు**

బుక్కరాయసముద్రం నవంబర్ 25 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం సమీపంలో ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్ఆర్ఐటి) మరో కీలక విజయాన్ని సాధించింది. అర్హత కలిగిన మెత్తం ఐదు బి.టెక్ అండర్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ కోర్సులకు టైర్ 1 కింద నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రెడిటేషన్ (ఎన్‌బిఎ) గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా ఎస్ఆర్ఐటి యాజమాన్యం కళాశాల ప్రాంగణంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.బాలకృష్ణ ,వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ యం.రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు. కరస్పాండెంట్ సాంబశివారెడ్డి మాట్లడుతూ ఎస్ఆర్ఐటి విద్యా ప్రమాణాలకు కట్టుబడి నిరంతర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది, గత కొన్నేళ్లుగా అనేక ప్రతిష్టాత్మక విజయాలను సాదించి విద్యా రంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. 2017 లో న్యాక్ నుండి ఎ, గ్రేడ్, 2018 లో మూడు బి, టెక్ కోర్సులకు ఎన్‌బిఎ టైర్ 11 గుర్తింపు, 2019లో స్వయంప్రతిపత్తి(అటానమస్) హోదా లబించాయి, ఇప్పుడు మొత్తం ఐదు బి, టెక్ కోర్సులకు ఎన్‌బిఎ టైర్ 1 గుర్తింపు రావడం కళాశాల ప్రతిష్టను మరింత పెంచింది అని వారు తెలిపారు. గుర్తింపు పొందిన బి.టెక్ కోర్సులు (ఈ.సి.ఈ),(ఇ,ఇ,ఇ), (సిఐవి)(ఎంఈసి), ఐఐటీలు, ఎన్ఐటీలకు చెందిన నిపుణులతో కూడిన ఎన్బీఏ పరిశీనా కమిటి 2025 జూలై 18 నుండి 20 వరకు ఎస్ఆర్ఐటి క్యాంపస్‌ను సందర్శించి విద్యా ప్రమాణాలు మౌలిక సదుపాయాలు పరిశోదనా వాతావరణం పరిపాలనా విధానాలు ప్లేస్‌మెంట్లు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించినట్లు తెలిపారు. కళాశాలలో ఉన్న పర్యావవరణ హితమైన ప్రశాంత వాతావరణం, ఆధునిక ప్రయోగశాలలు అద్భుతమైన ప్లేస్‌మెంట్లను కమిటీ ప్రశంసించినట్లు పేర్కొన్నారు. ఈగుర్తింపు ఎస్ఆర్ఐటి అందిస్తున్న నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యకు విద్యార్థి పురోగతి పై యాజమాన్యం కలిగిన అంకిత భావానికి ప్రతీక అని కరస్పాండెంట్ అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని యాజమాన్యం అధ్యాపకులు విద్యార్థులు పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు మద్దతు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## బాలికలు అన్ని విషయాల్లో ప్రగతి సాధించాలి

అనంతపురం రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త


కేజీబీ విద్యార్థులతో అధికారులు.

మంగళవారం కురుగుంట కస్తూరిబాయిద్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారిని ఈ అరుణకుమారి అధ్యక్షతన మరియు డిఎల్ఎస్ఎ సెక్రటరీ హానరబుల్ రాజశేఖర్ బాబు, హానర్బుల్ శ్రీనివాసరావు, పర్మినెంట్ లోక్ అదాలత్ అధ్యక్షులు ముఖ్య అతిథులుగా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 32 కేజీబీవీలు ట్రైనింగ్ ప్రోగ్రామ్ కండక్ట్ చేయాలని ప్లాన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కురుగుంట కేజీబీవీ లో లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఈ అరుణ కుమారి మాట్లాడుతూ డిపార్ట్మెంట్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ 16 రోజులు 32 కేజీబీలలో రోజుకు రెండు కేజీబీలలో చొప్పున నిర్వహించడంజరుగుతున్నదని. ఈ అవకాశాన్ని బాలికలు సద్వినియోగం చేసుకొని బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని, బాలలపై జరిగే హింస దోపిడీ మీ వ్యతిరేకించాలని, బాలల రక్షణ చట్టాలు పూర్తిగా అవగాహన చేసుకుని మీరు సేఫ్ గా ఉండటమే కాకుండా మీ చుట్టూ ఉన్న వారిని కూడా సురక్షితంగా ఉంచేందుకు ప్రయత్నించాలని వారు కోరారు. అంతేకాకుండా నవంబర్ 25 అంతర్జాతీయ మహిళల హింసకు వ్యతిరేక దినంగా జరుపుకుంటామని అందులో భాగంగా మహిళలు హింసకు వ్యతిరేకంగా పోరాడాలని ఎవరైనా హింసకి గురైనట్లయితే వెంటనే 181 హెల్ప్ లైన్ కి కానీ లేదా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గృహహింస విభాగంలో సంప్రదించాలని కోరారు. డిఎల్ఎస్ సెక్రటరీ శ్రీ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ బాల్యవివాహాలు సామాజిక రుగ్మతలని, బాలికలు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని బాగా చదువుకొని ప్రయోజకులు అవ్వాలని తెలిపారు. లోక్ అదాలత్ అధ్యక్షులు శ్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలలపట్ల జరిగే ఎలాంటి అభ్యసనైనా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు రిపోర్ట్ చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన ఈ ఒకరోజు ట్రైనింగ్ కార్యక్రమం జిల్లాలోని అన్ని కేజీబీవోలను చేపట్టి బాలికల్లో చైతన్య పరచాలని వారు కోరారు. డా.బి.ఎన్. శ్రీదేవి మిషన్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని అనంతపురంలో సాధించడంలో ప్రతి డిపార్ట్మెంట్ మరియు ఉపాధ్యాయులు బాలబాలికల చొరవ అవసరమని అందరూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే మనం అనంతపురంలో బాల బాల్య వివాహాలు లేని జిల్లా చేయొచ్చని అదే జిల్లా కలెక్టర్ వారి ధ్యేయం అని వారు తెలిపారు. చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా సమన్వయకర్త కృష్ణమాచారి మాట్లాడుతూ బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దాం అనే ఉద్దేశంతో మహిళా శిశు సంక్షేమ శాఖ ఈరోజునుండి డిసెంబర్ 12వ తారీకు వరకు అనంతపురం జిల్లాలోని అన్ని కేజీబీవీ లలోని రోజుకు రెండు చొప్పున ఒకరోజు పాఠశాలలను ఏర్పాటు చేసి బాలికలకు అనే అంశాల పైన పూర్తిస్థాయి ట్రైనింగ్ కార్యక్రమాన్ని మరియు పాటల పోటీలను ఏర్పాటు చేసి బాలికల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారికి సర్టిఫికెట్ మరియు బహుమతి కూడా డిపార్ట్మెంట్ ద్వారా అందజేస్తున్నామని తెలిపారు. మహిళ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాలికలు ఆన్లైన్ గేమ్స్ కు దూరంగా ఉండాలని వారికి ఏదైనా ఆన్లైన్ నుంచి కానీ ఆఫ్లైన్ నుంచి కానీ ఇబ్బంది లేదు అయితే వెంటనే 112/100/1098 కి ఫోన్ చేసి తెలియజేస్తే పోలీస్ డిపార్ట్మెంట్ వెంటనే స్పందించి బాలికలను రక్షిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ నర్మదా, సూపర్వైజర్ భారతి, ఓ ఎస్ సి సెంటర్ అడ్మిన్ శాంతమని, లీగల్ ఆఫీసర్ సంధ్యారాణి, ఇర్ఫాన్ చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్. శ్రీమతి ఉమా దేవి, రెడ్స్ ఎన్జీవో సీఈవో శ్రీమతి బానుజ, రజియా పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్సై రాంబాబు

అనంతపురం రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రాచనపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ సమీపంలో రూరల్ మండలం ఎస్సై రాంబాబు ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించి, లైసెన్స్ వాహన రికార్డులను పరిశీలించి లైసెన్స్ లు, రికార్డు లేని వాహనదారులకు చలానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాంబాబు మాట్లాడుతూ ఫోర్ వీలర్ నడిపే ప్రతి ఒక్క వాహనదారుడు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించడంతో పాటు లైసెన్సులు కలిగి వాహనాలు నడపాలని, అదేవిధంగా టు వీలర్ వాహనదారులు కూడా లైసెన్సు కలిగి ఉండడంతోపాటు నడిపే తప్పకుండా హెల్మెంట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు.

## నేడు రెడ్ షర్ట్ వాలంటీర్‌ల కవాతు సదస్సు హాజరుకానున్న బివి.రాఘవులు

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 25 ప్రభాతవార్త

సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నేడు రెడ్ షర్ట్ వాలంటీర్‌ల కవాతు, సదస్సు నిర్వహిస్తున్నట్లు సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో నేడు నగరంలో రెడ్‌షర్ట్ వాలంటీర్‌ల కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 4.30 గంటలకు ఆర్ట్స్ కళాశాల నుంచి లలితకళాపరిషత్ వరకు కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అనంతరం సోషలిజం ఆవశ్యకత సామ్రాజ్యవాద ప్రమాదం అనే అంశంపై లలితకళాపరిషత్‌లో సాయంత్రం 5 గంటలకు సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, సిపిఎం సీనియర్ నాయకులు జి.ఓబులు, జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, తదితరులు నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. కావున జిల్లాలోని ప్రజలు, మేధావులు, మహిళలు పాల్గొని ర్యాలీ, సదస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## ఎపి జట్టుకు పలువురు క్రీడాకారులు ఎంపిక



రన్నర్స్‌గా నిలిచిన క్రీడాకారులను అభినందిస్తున్న డిఇఓ

అనంతపురం సిటీ, నవంబర్ 25 ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రీడా పోటీలలో పలువురు జిల్లా క్రీడాకారులు సత్తాచాటి రాష్ట్ర జట్లకు వివిధ విభాగాల్లో ఎంపికయ్యారు. చంద్రగిరిలో జరిగిన అండర -14 హాకీ పోటీలలో జిల్లా బాలికల జట్టు ద్వితీయ స్థానాన్ని, బాలుర జట్టు తృతీయ స్థానాన్ని సాధించారు. బాలికల విభాగంలో మాన్య, శ్రీలేఖ, ప్రియాంక, బాలుర విభాగంలో ఉదయ్‌కుమార్, రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. అదే విధంగా నక్కపల్లిలో జరిగిన అండర్-19 హాకీ పోటీలలో బాలికల జట్టు తృతీయ స్థానాన్ని సాధించి జిల్లా నుంచి వైష్ణవి, జయశ్రీ బాలికల జట్టుకు, అభిషేక్ బాలుర రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. అదే విధంగా మచిలీపట్నంలో జరిగిన అండర్-14 కబడ్డీ పోటీలలో బాలికల జట్టు తృతీయ స్థానాన్ని సాధించగా బాలికల నుంచి భానుశ్రీ, ఆయిషా, బాలుర నుంచి వన్నూరు స్వామిలు రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. కర్నూలులో జరిగిన అండర్-19 రగ్బీ పోటీలలో బాలికల జట్టు తృతీయ స్థానాన్ని సాధించారు. రాష్ట్ర జట్టుకు బాలికల విభాగంలో లాస్యప్రియ వీర నారమ్మ, బాలుర విభాగంలో నవదీప్‌లు రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. వీరిని డిఇఓ ప్రసాద్‌బాబు, ఏడి-2 మునీర్‌బాషాలు అభినందించారు. కార్యక్రమంలో కార్యదర్శిలు శ్రీనివాసులు, లక్ష్మినారాయణ, శకుంతల, సుహాసినీలతోపాటు పిడిలు నాగేష్‌బాబు, నాగరాజు, అంజనాభాయి, సునీతలు పాల్గొన్నారు.

ప్రజలను మభ్య పెట్టే మాటలు పక్కన పెట్టి

## అభివృద్ధిపై దృష్టి సారించండి

**- ఎమ్మెల్యే దగ్గుపాటికి సూచించిన మేయర్ మహ్మద్ వసీం**


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ మహ్మద్ వస్టీం

అనంతపురం సిటీ, నవంబర్ 25 ప్రభాతవార్త

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పదేపదే అపద్దాలు చెబుతూ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇప్పటికైనా వాస్తవాలు మాట్లాడాలని నగర మేయర్ మహ్మద్ వసీం సూచించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగర పాలక సంస్థ నిధులతో జరుగుతున్న పనుల వద్దకు వెళ్లి వైసిపి హయాంలో అభివృద్ధి జరగలేదని మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఒక్క రూపాయి తాను నిధులు తీసుకురాకపోగా నగర పాలక సంస్థ విధుల వద్ద తన ఫోటోలను వేయించుకోవడానికి సిగ్గు అనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. వైసిపి హయాంలో నాటి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, నాటి ఎమ్మెల్యే అనంత సహాయారంలో నగరంలో రూ.1040 కోట్ల అభివృద్ధి జరిగిందన్నారు. అదే విధంగా తన డివిజన్(మేయర్) అభివృద్ధి చేసుకోలేదని ఎమ్మెల్యే మాట్లాడటం ఆయన అవగాహన రాయిత్యానికి నిదర్శనం అన్నారు. తన డివిజన్ ఫరిధిలో 2.46 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని, మరో రూ.1.46 కోట్ల పనులు రెండో దశలో ఉన్నాయని పేర్కొన్నారు. పదే పదే అసత్యాలు చెబుతూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం నుంచి నిధులను తీసుకొచ్చే దిశగా ఎమ్మెల్యే కృషి చేయాలని మేయర్ సూచించారు. సమావేశంలో కార్పొరేటర్ శ్రీనివాసులు, ఇషాక్, రహంతుల్లా, కమల్‌భూషణ్, నాయకులు రామచంద్ర, కుళ్లాయిస్వామి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యతోనే పేద విద్యార్థుల జీవితాలు మారుతాయి

**- ఎంపీటీసీ మహబూబ్ బీ.**


విశ్వశాంతి నగర్ లో ప్రజల నుంచి సంతకాల సేకరిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్రంలోని పేద విద్యార్థుల జీవితాలు వైద్య విద్యతోనే మారుతాయని ఎంపీటీసీ మహబూబ్ బీ, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎం ఎస్ ఎస్ సాదిక్ వలి తెలిపారు. మంగళవారం అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీ విశ్వశాంతినగర్‌లో వైయస్సార్సీపి జిల్లాఅధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు ఎంపీటీసీ మహబూబ్ బీ ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజాఉద్యమము కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుంచి మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరంకు వ్యతిరేకంగా సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు అక్కులప్ప, షేక్ షా వలి, వెంకట్రాముడు, షాషావలి, కాజా, అక్కమ్మ, జయమ్మ,, ఆరిఫా, సిమ్మి, పాల్గొన్నారు.

## విఆర్ఏ వెంకటరాముడు మృతి

**- కుటుంబానికి ప్రభుత్వ సహాయం...**


విఆర్ఏ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

గార్లదిన్నె నవంబర్ 25ప్రభాత వార్త:

గార్లదిన్నె మండలం ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన విఆర్ఏ బి.వెంకటరాముడు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో విధులు పూర్తి చేసుకుని సాయంత్రం ఇంటికి బయలుదేరిన సమయంలో దుర్ఘటన చోటుచేసుకుంది. ఆయన ప్రయాణిస్తున్న బండిలో అకస్మాత్తుగా సమతుల్యం కోల్పోవడంతో రహదారిపై పడిపోయి స్పృహ కోల్పోయారు. స్థానికులు వెంటనే అంబులెన్స్ ద్వారా గార్లదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా, అనంతరం అనంతపురం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అయితే మార్గమధ్యంలోనే వెంకటరాముడు మరణించినట్లు వైద్యులు ప్రకటించడంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. మంగళవారం బాధిత కుటుంబాన్ని అధికారులు పరామర్శించారు. ప్రభుత్వం తరఫున మట్టి ఖర్చుల కోసం తహసీల్దార్ రూ.25,000 మొత్తాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే సందర్భంగా వీఆర్ఏ సిబ్బంది తరఫున మరణించిన వెంకటరాముడు కుటుంబానికి రూ.10,500 అదనపు ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్ని విధాలా అండగా ఉంటామని సిబ్బంది హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీటీ మల్లికార్జున, వీఆర్ఓ రవికాంత్ పాల్గొన్నారు.

## ఆంధ్ర గెలిపించిన క్యాప్టెన్ రాజేష్

అనంతపురం సిటీ, నవంబర్ 25 ప్రభాతవార్త

ఆర్డిటి క్రీడా మైదానం వేదికగా జరుగుతున్న బిసిసిఐ కూచ్ బెహార్ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు అద్భుత విజయాన్ని సాధించింది. రాయలసీమ జోన్‌లో ఆంధ్రజట్టు ఒడిస్సా జట్ల మధ్య 3వ రోజు జరిగిన మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు 215 పరుగులకు డిక్లేర్ చేసింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన ఒడిస్సా జట్టు 120 పరుగులకే ఆల్ ఔట్ కావడంతో 253 పరుగుల తేడాతో ఆంధ్ర జట్టు భారీ విజయాని న్ని సాధించింది. ఆంధ్రజట్టు కెప్టెన్ రాజేష్ ఆరు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. అదే విధంగా ఆంధ్ర బ్యాట్స్‌మెన్ వీరా రెడ్డి 76 పరుగులను చేసి తనవంతు సహకారాన్ని విజయంలో అందించారు. మ్యాచ్‌లను ఏడిసిఏ కార్యదర్శి భీమలింగారెడ్డి, జాయింట్ సెక్రెటరీ మురళీ కృష్ణ తదితరులు పర్యవేక్షించారు.

**CHANGE OF NAME**

I, MOGHUL SIKANDAR KHAN (old name) S/o. MOGHUL MAHABOOB KHAN, D.No.13-821, Khaja Nagar, Anantapur - 515001, Anantapur Dt. A.P. State, changing my name from MOGHUL SIKANDAR KHAN (old name) to MOGHUL SIKINDAR KHAN (new name). Hence forth, I am being **MOGHUL SIKINDAR KHAN** for all transactions.

**CHANGE OF NAME**

I, Bharath Kumar jain M (Old Name) S/o S Mangilal jain No 16-6-98 Nut bazar Hindupur 515201 Andhra Pradesh India Changing my Name and address from Bharath Kumar jain M (Old Name) to **MANGILAL BHARATH KUMAR JAIN S/o S Mangilal ,Flat No 205 Ambica Appartment ,Second Floor , Panduranga Nagar Hindupur,V D Road Cross Sri Sathya Sai Hindupur, Andhra Pradesh;515201,**(New Name). Hence forth I am being called as **MANGILAL BHARATH KUMAR JAIN** for all purposes.

**GUNTAKAL MUNICIPALITY**
**e procurement Short Tender Notice**

| S. No | e -Tender Notification No | No of Works | Estimate Cost in Lakhs |
|---|---|---|---|
| 1 | 14/2025-26/15th FCG 23-24/E1 dated : 25.11.2025 | 20 | Rs.142.00 |

Further details can been seen at e-procurement market place i.e., ***www.tender.apeprocurement.gov.in***

**Sd/- Commissioner,** Guntakal Municipality.

04ATP13_04ATP13.qxd 25-11-2025 PM 10:51 Page 1



# అభివృద్ధి, సంక్షేమం...మాకు రెండు కళ్ళు..!!

- గోరంట్లలో గుమ్మయ్యగారిపల్లి, వినాయకనగర్‌లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నాంది
- టిడిపి నేత నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో రోడ్డు పనులు
- మంత్రిపై జడివానలా పూలవర్షం కురిసిన...శ్రీధరుని "పచ్చ"ని పూలు
- ఇంటింటికి అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తాం...ఇప్పటికే గోరంట్ల మండలానికి కోట్ల నిధులు వచ్చాయి - మంత్రి సవితమ్మను ఘనంగా సన్మానించిన...నిమ్మల శ్రీధర్





శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

భూమిపూజ పనులు ప్రారంభిస్తున్న మంత్రి సవితమ్మ

**గోరంట్ల, నవంబర్ 25 ప్రభాతవార్త**

ఓటు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునే విధంగా బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అభివృద్ధి పనులు చేసుకుంటూ పరుగులు తీస్తూ ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు సాగుతున్నారు. మారుమూల గ్రామం నుంచి పట్టణం వరకు అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి జరగాలన్న కూటమి ప్రభుత్వ లక్ష్యం మేరకు మంత్రి సవితమ్మ ప్రభుత్వం నుంచి కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులను మంజూరు చేయించుకుంటూ పట్టణాల్లో మారుమూల వీధులు సైతం సిమెంట్ రోడ్లుగా మార్చే విధంగా నిధులు వెచ్చిస్తూ పనులు ప్రారంభిస్తూ తనదైన నాయకత్వాన్ని నిరూపించుకుంటూ ముందుకు సాగుతోంది మంత్రి సవితమ్మ. గోరంట్ల మండల కేంద్రంలోని గుమ్మయ్యగారిపల్లి, పట్టణంలోని వినాయకనగర్ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి మంగళవారం భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

**మంత్రిపై జడి వానలా పూలవర్షం కురిసిన...శ్రీధరుని "పచ్చ"ని పూలు :**

ఈ సందర్భంగా అశేష జనవాహిని మధ్య మంత్రి సవితమ్మ వినాయకనగర్ చేరుకోగానే స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణుల మధ్య టిడిపి నేత, కాంట్రాక్టర్ నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో మంత్రికి డప్పు వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్లతో ఘనస్వాగతం పలుకుతూ శాలువాలు కప్పుతూ, పూలమాలలు వేస్తూ మంత్రిని సన్మానించారు. గోరంట్ల పట్టణంలోని గుమ్మయ్యగారి పల్లిలో దాదాపు 13 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన అనంతరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, జ్యువెలరీ షాప్ యజమాని నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో వినాయకనగర్‌లో 10 లక్షల నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ పనులకు మంత్రి సవితమ్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

**రోడ్డు నిర్మాణంలో రాజీ పడం...కాంట్రాక్టర్ నిమ్మల శ్రీధర్ :**

మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు పట్టణంలోని వినాయకనగర్‌లో ప్రారంభిస్తున్న సిమెంట్ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు ఎక్కడ తగ్గకుండా పాటిస్తామని దీర్ఘకాలిక రోడ్ల మన్నికే లక్ష్యంగా పనులు చేపడుతున్నామని కాంట్రాక్టర్ నిమ్మల శ్రీధర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, మాజీ సర్పంచు నరేష్, నిమ్మల విద్యాధరణి, మాజీ సర్పంచు నిమ్మల చంద్రశేఖర్, మేజర్ పంచాయితీ సర్పంచు సరోజ నాగేనాయక్, ఉమర్‌ఖాన్, మేకల జయరాం, అచ్యుత్‌నాయుడు, నబీరసూల్, గిరిధర్‌గౌడ్, డైరెక్టర్ శ్రీనివాసులు, మాజీ సర్పంచు నిడిమామిడప్ప, డైరెక్టర్ రవీంద్రనాయక్, అజంతుల్లా, వానవోలు ఈశ్వర, శంకరప్ప, సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, ఖలీమ్‌లతో పాటు ఎంపిడిఒ కమలాబాయి, తహశీల్దార్ మారుతిప్రసాద్, డిఎస్‌పి నరసింగప్ప, ఎస్‌ఐ రాము, ఈఒ సుబ్రహ్మణ్యం, సంజయ్‌లు పాల్గొన్నారు.

# 4 కేజీల గంజాయి, 8 సెల్ ఫోన్లు 2700 నగదు, బైకు స్వాధీనం

## ఏడు మంది గంజాయి విక్రేతలు అరెస్ట్



గంజాయి విక్రేతల ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు

**అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 25 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు గంజాయి ముఠా గుట్టు రట్టు చేసిన అనంతపురం త్రీటౌన్ పోలీసులు.విశాఖ జిల్లా తునిలో కొనుగోలు చేసి అక్రమంగా రైలులో తరలించడం అనంతపురం, బాగేపల్లిలో విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైందని త్రీ టౌన్ సిఐ రాజేంద్ర యాదవ్, వన్ టన్ సిఐ వెంకటేశ్వర్లు చెప్పారు. మంగళవారం సిఐ ఆధ్వర్యంలో గంజాయి విక్రేతల ముఠా ఏడు మందిని అరెస్ట్ చేసినట్లు సీఐ చెప్పారు . అరెస్ట్ అయిన వారిలో అనంతపురం జిల్లా వాసులు హాజీ రహమత్ కురుగుంట బువ్వమ్మ, ఎట్టి మనోజ్ కుమార్, షేక్ అస్లాం భాష, బందలవాడ రవి కుమార్, ఏలూరు సాలోమన్ , జ్యోతుల ప్రవీణ్ కుమార్ , సొల్లెం దినేష్ గౌడ్ , ప్రస్తుతం అరెస్టయిన వారిలో ఎట్టి మనోజ్ కుమార్ మరియు షేక్ అస్లాం బాష గంజాయి, తదితర మత్తు పదార్థాలకు మరియు జల్సాలు, చెడు అలవాట్లకు లోనయ్యారు. ఇందుకు సరిపడా ఆదాయం లేకపోవడంతో ఎలాగైనా సులువుగా డబ్బు సంపాదించాలని భావించి నెల క్రితం హాజీ రహమత్ కురుగుంట బువ్వమ్మ తో ఏ ర్ప రి చ య ం ఏర్పరుచుకున్నారు. మిగితా నలుగురు నిందితులను కూడా కలుపుకుని ముఠాగా ఏర్పడ్డారు. డబ్బు సులువుగా అక్రమ మార్గం ద్వారా సంపాదించాలని పథకం పన్నుకున్నారు. వీరిని జిల్లా ఎస్పీ పి. జగదీష్, ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ డీఎస్పీ వి. శ్రీనివాసులు రావు పర్యవేక్షణలో అనంతపురము త్రీటౌన్ పోలీస్స్టేషన్ ఇన్స్పెక్టర్ జి .రాజేంద్రనాథ్ యాదవ్, సబ్‌ఇన్స్పెక్టర్ ది, వెంకటేశ్వర్లు మరియు పోలీసు సిబ్బంది సోమవారం సాయంత్రం 5.00 గంటల సమయంలో అనంతపురము రూరల్ మండలము, రాజీవ్ కాలనీ నుండి నేషనల్ పార్కుకు పోవు దారిలో నాగులకట్ట వద్ద అరెస్టు చేసామని పోలీసులు చెప్పారు. వీరందరిని విశాఖ జిల్లా తునిలో కొనుగోలు చేసి అనంతపురంలో విక్రయిస్తున్న ఏడుగురు గంజాయి విక్రేతల ముఠాను చాకచక్యంగా పట్టుకున్న అనంతపురము త్రీటౌన్ ఇన్స్పెక్టర్ జి.రాజేంద్రనాథ్ యాదవ్, సబ్‌ఇన్స్పెక్టర్ సి, వెంకటేశ్వర్లు మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ . పి .జగదీష్ అభినందించారు.

# రైతులంతా ఒకేసారి ఒకే రకం పంటలు వేయకండి.

## రైతన్నామీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత



సబ్సిడీ దాణా రైతులకు అందజేస్తున్న ఎమ్మెల్యే సునీత

**కనగానపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త**

రైతులంతా ఒకేసారి ఒకే రకం పంటలు సాగు చేసి నష్టపోవద్దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. మండలంలోని మామిళ్లపల్లి గ్రామంలో ఆమె రైతన్నామీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, కేంద్రీయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలతో కలిసి ఆమె ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పలువురు రైతుల ఇళ్లకు వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు పంపిన పత్రాన్ని వారికి అందజేశారు. అన్నదాత సుఖీభవ మీకు అందిందా.... రెండు విడతలుగా ఎంత మేర సాయం అందింది.. ఇందు కోసం ఎవరికైనా డబ్బు ఇచ్చారా వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. రైతులంతా ఈ పథకం విషయంలో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులకు 50 సబ్సిడీతో పశువుల దాణా అందజేశారు. ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత వివరించారు. ముఖ్యంగా గ్రామంలో కానీ.. లేదా ఒక మండలంలో కానీ.. జిల్లాలో కానీ రైతులంతా ఒకే రకం పంటలు ఒకే సీజన్లో సాగు చేయడం వల్ల గిట్టుబాటు ధరలు తగ్గిపోయే అవకాశం ఉంటుందన్నారు. ఎప్పుడైనా పంటలు తక్కువగా ఉన్నప్పుడు ధరలుబాగుంటాయన్నారు. రైతులంతా ఒకేసారి పంటలు సాగు చేయడం వల్ల దిగుబడులు ఎక్కువై ఎగుమతులు ఉండవన్నారు. ప్రస్తుతం టమోటా, అరటి, మొక్కజొన్న పంటల విషయంలో అదే జరుగుతోందన్నారు. రైతులు ఎప్పుడెప్పుడు, ఏ పంటలు సాగు చేయాలి, దిగుబడులు ఎక్కువగా రావాలంటే ఏం చేయాలి... వైరస్ లు వచ్చినప్పుడు ఎలాంటి మందులు పిచికారి చేయాలి వంటి అంశాల గురించి వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆమె వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి మాధురి, టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య, మాజీ సర్పంచ్ బిల్లే నారాయణస్వామి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# డ్వాక్రా వ్యవస్థతో మహిళలకు గౌరవం పెరిగింది

## - మన డబ్బులు - మన లెక్కలు కార్యక్రమంలో ఎమ్మెల్యే



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు, నవంబర్ 25 ప్రభాతవార్త**

డ్వాక్రా వ్యవస్థతో మహిళలకు గౌరవం పెరిగిందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం పట్టణంలోని వెలుగు కార్యాలయం ఆవరణలో గ్రామీణ స్వయం సహాయక సంఘం సభ్యులకు "మన డబ్బులు - మన లెక్కలు" యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



డ్వాక్రా సంఘాల మహిళలకు మెగా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

గుంతకల్లు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో డ్వాక్రా వ్యవస్థను తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఎలాంటి షూరిటీ లేకుండా రుణాలు తీసుకోగలిగింది ఒక మహిళా సంఘాలు మాత్రమే అన్నారు. మన డబ్బులు - మన లెక్కలు యాప్ ద్వారా సభ్యురాలికి పూర్తి సమాచారం లభిస్తుందన్నారు. ప్రధానంగా రుణాల చెల్లింపులు, చెల్లించాల్సిన అప్పు తదితర విషయాలు సులభంగా తెలుసుకోవడం ద్వారా మోసాలకు తావు లేదన్నారు. ప్రతి సభ్యురాలు ఈ యాప్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం శక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం గుంతకల్లు, గుత్తి, పామిడి మండలాల్లోని 1451 సంఘాల్లోని 8199 మంది సభ్యులకు గాను 82.04 కోట్ల రూపాయల మెగా చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, మండల కన్వీనర్ రామన్నచౌదరి, ఎంపీపీ మాధవి, డిఎల్‌డిఒ విజయలక్ష్మి, జెడ్‌పిటిసి కదిరప్ప, ఎంపిడిఒ దాస్, నాయకులు తలారి మస్తానప్ప, మున్సిపల్ కౌన్సెల్ మెంబర్ న్యాయవాది కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు వై.సుధాకర్, మెహరున్నీసా బేగం, నాయకులు ఫజులు, రాణాప్రతాప్, డిఆర్‌డిఏ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రవీంద్రబాబు, ఏపీఎం గుణశ్యామ్, ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

# లింగవివక్ష నిర్మూలనపై జాతీయ ప్రచారం

## జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్



పోస్టర్లను విడుదల చేస్తున్న జెసి మౌర్య భరద్వాజ్

**పుట్టపర్తి(కలెక్టరేట్), నవంబర్ 25, ప్రభాతవార్త**

లింగ ఆధారిత వివక్షను నిర్మూలించడం, లింగ సమానత్వంపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నెలపాటు జాతీయ ప్రచారం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పుట్టపర్తి జిల్లా కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ అధికారులతో కలిసి ˊజెండర్ అవేర్నెస్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఈ ప్రచారాన్ని పంచాయతీ రాజ్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా విద్యాశాఖ, డి ఆర్ డి ఏ సంయుక్తంగా సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. సమాజంలో మహిళల స్థానం బలోపేతం చేయడం, వివక్షను తగ్గించడం, సమాన హక్కులు, సమాన అవకాశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమపు ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ఈ జాతీయ ప్రచారాన్ని నాలుగు థీమ్ వారాలుగా విభజించినట్లు వివరించారు. మొదటి వారం మహిళల ఆర్థిక శక్తివంతత, మహిళల ఆర్థిక పాత్రపై అవగాహన. స్వయం ఉపాధి, ఎస్ హెచ్ జిలు, నైపుణ్యాభివృద్ధి, చిన్న వ్యాపారాల్లో వృద్ధి. మహిళల ఆర్థిక స్వావలంబనకు సంబంధించిన ప్రభుత్వ పథకాల ప్రచారం. 2వ వారం: పురుషులు, మహిళలకు సమాన వనరులు, విద్య, ఆరోగ్యం, ఉద్యోగాలు, ఆస్తి, ప్రభుత్వ సేవల్లో సమాన అవకాశాలు. వనరుల పంపిణీ, అవకాశాల ప్రాప్తిలో వివక్ష నిర్మూలన.సమాన హక్కులపై చట్టాల అవగాహన. 3వ వారం: మహిళలు, బాలికల భద్రత, స్వేచ్ఛాయుత ప్రయాణం, భయరహిత వాతావరణం సృష్టించడం, పబ్లిక్ ప్రదేశాలు, రవాణా వ్యవస్థల్లో భద్రతా చర్యల బలోపేతం. విద్యాసంస్థలు/ఉద్యోగాలకు బాలికలు స్వేచ్ఛగా వెళ్లేలా అనుకూల వాతావరణం. 4వ వారం చెల్లింపు లేని గృహపనులపై అవగాహన, మహిళలపై అధికమవుతున్న అండ్ పెయిడ్ కేర్ వర్క్ గుర్తింపు. ఈ పనులకు సామాజిక విలువ పెంపు.గృహపనుల్లో పురుషుల భాగస్వామ్యంపై ప్రచారం, చర్చలు, వర్క్‌షాప్‌లు నిర్వహించాలని జేసి సూచించారు.ఈ నెలపాటు జాతీయ ప్రచారం ద్వారా లింగ సమానత్వం, మహిళా భద్రత, స్వావలంబన, న్యాయం, గౌరవం వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జేసి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నర్సయ్య, డీఈవో క్రిష్టప్ప, ఐసిడిఎస్ సీడీపీఓ గాయత్రి, డిఆర్డిఏ ఏపీఎం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం సీనియర్ సివిల్ జడ్జి బి కృష్ణవేణి పై వేటు...!

## సర్వీస్ నుంచి తొలగించాలంటూ హైకోర్టు ఆదేశాలు..!

**ధర్మవరం, నవంబర్25,ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం సీనియర్ సివిల్ జిర్జి బి. కృష్ణవేణి (ప్రస్తుతం సస్పెండ్ లో ఉన్నారు) తొలగిస్తూ న్యాయశాఖ ఈనెల 24న ఉత్తర్వులను జారీ చేసింది. వీరు మూడు సంవత్సరాలుగా ధర్మారం కోర్టులో సీనియర్ సివిల్ జడ్జిగా ఉన్నప్పుడు ఎన్నో ఆరోపణల విషయంలో, అప్పటి జిల్లా జడ్జికి ఫిర్యాదులు పోయాయి. తీర్పులు రాయకపోవడం, ఉత్తర్వులపై సంతకాలు చేయడంలో విఫలం కావడం, సిబ్బందికి కొన్ని పనులు అప్పగించడం తదితర ఆరోపణలపై కృష్ణవేణి పై కలవు. అంతేకాకుండా ధర్మవరం బార్ అసోసియేషన్ జడ్జి కృష్ణవేణి పై కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. మొత్తం 12 అభియోగాలు నమోదు కావడంతో విచారణ కొన్ని రుజువు కాగా మరికొన్ని నిరూపణ కాలేకపోయాయి. రుజువైన అభియోగాలు నిజమేనని విచారణ నివేదికలో పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ఆమెని సర్వీసు నుంచి తొలగించాలని సిపార్సి చేయడం జరిగింది. దీంతో జడ్జి కృష్ణవేణి తక్షణమే సర్వీసు నుంచి తొలగిస్తున్నట్లు న్యాయశాఖ కార్యదర్శి ఉత్తర్వులను జారీ చేశారు. అప్పట్లో న్యాయవాదులు ఫిర్యాదు చేసిన వాటికి నేడు కోర్టు ద్వారా న్యాయం జరిగిందని ధర్మవరం న్యాయవాదులు తెలిపారు.

# ప్రభుత్వం మొక్కజొన్నను గిట్టుబాటు ధరతో కొనగోలు చేయాలి

- పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వ వైఫల్యం రైతులకు శాపం
- అప్పుల బాధతో అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకొంటున్నా పట్టడంలేదు
- ఉరవకొండ విలేఖరులతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, నవంబరు 25 ప్రభాతవార్త**



ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక రైతులు నష్టపోతున్నారని ప్రభుత్వం మొక్కజొన్న పంటను గిట్టుబాటు ధరతో కొనగోలు చేయాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ మోక ్కజొన్న, మినుములు, పప్పుశెనగ, పత్తి, అరటి, మిర్చితోపాటు ఏ పంటకు కూడా గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతుల కష్టాలు వర్ణణాతీతంగా మారాయన్నారు. పెట్టుబడి సాయం, పంట నష్ట పరిహారం అందక అన్నదాతల ఆత్మహత్యలు పెరిగిపోతున్నా కూటమి ప్రభుత్వానికి పట్టడంలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది రైతులు ఎక్కువ విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు చేశారని కేంద్రం మొక్కజొన్నకు క్వింటాల్ 2,400 రూపాయలు మద్దతు ధర ప్రకటించినప్పటికీ మద్దతు ధరతో పంటను కొనే నాధుడే లేరన్నారు. గత్యంతరంలేని పరిస్థితుల్లో రైతులు మధ్య దళారీలకు క్వింటాల్ 1,400 నుండి 1,600 రూపాయలకు పంటను అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రైతులకు పెట్టుబడులు కూడా తిరిగిరాని పరిస్థితులు నెలకొన్నాయని దీంతో అనేక మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. జూన్, జూలై నెలల్లో అధిక వర్షాల కారణంగా పండిన పంట రంగు మారిందని, దళారులు కూడా పంటను కొనకపోవడంతో పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. మొక్కజొన్న రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం వెంటనే కొనగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధికి మంగళం పాడిందని విమర్శించారు. ప్రభుత్వం ఆర్థిక కష్టాల్లో ఉందని చెబుతూనే ముఖ్య నాయకులు ప్రత్యేక విమానాల్లో తిరుగుతూ ప్రజాధనాన్ని విపరీతంగా దుర్వినియోగం చేస్తున్నారన్నారు. పెట్టుబడుల పేరుతో 300 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నిర్వహించిన సదస్సు ద్వారా కొత్తగా రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులేవీ లేవన్నారు. అంతకు మునుపు యోగా డే పేరుతో ఢిల్లీ పెద్దల మెప్పుకోసం వేల కోట్ల రూపాయలు దుబారాగా ఖర్చు పెట్టారుగాని పెండింగ్‌లోవున్న 600 కోట్ల రూపాయలు ఇన్‌పుట్ సబ్సిడీను రైతులకు చెల్లించలేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి పంటల బీమా ప్రీమియంను ప్రభుత్వం ద్వారా చెల్లించడమే కాకుండా ఏ సీజన్‌లో పంటనష్టం జరిగితే అదే సీజన్‌లో పరిహారం అందించి ఆదుకుందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను అందించారని, పంట కొనగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరకు పంటలను కొన్నారన్నారు. 18 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో 15 సార్లకుపైగా ప్రకృతి వైపరిత్యాలు సంభవించాయని అయితే ఒక్కసారి కూడా రైతులను ఆదుకోలేదన్నారు. వ్యవసాయమే దండగన్న చంద్రబాబు పాలనలో ఏఒక్క రైతుకు న్యాయం జరుగడంలేదని విమర్శించిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఇప్పటికైనా రైతాంగ సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు.

# ప్రజలను మభ్య పెట్టే మాటలు పక్కన పెట్టి అభివృద్ధిపై దృష్టి సారించండి

## - ఎమ్మెల్యే దగ్గుపాటికి సూచించిన మేయర్ మహ్మద్ వసీం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ మహ్మద్ వస్లీం

**అనంతపురం సిటీ, నవంబర్ 25 ప్రభాతవార్త**

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పదేపదే అపద్దాలు చెబుతూ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇప్పటికైనా వాస్తవాలు మాట్లాడాలని నగర మేయర్ మహ్మద్ వసీం సూచించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగర పాలక సంస్థ నిధులతో జరుగుతున్న పనుల వద్దకు వెళ్లి వైసిపి హయాంలో అభివృద్ధి జరగలేదని మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఒక్క రూపాయి తాను నిధులు తీసుకురాకపోగా నగర పాలక సంస్థ విధుల వద్ద తన ఫోటోలను వేయించుకోవడానికి సిగ్గు అనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. వైసిపి హయాంలో నాటి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, నాటి ఎమ్మెల్యే అనంత సహాయారంలో నగరంలో రూ.1040 కోట్ల అభివృద్ధి జరిగిందన్నారు. అదే విధంగా తన డివిజన్(మేయర్) అభివృద్ధి చేసుకోలేదని ఎమ్మెల్యే మాట్లాడటం ఆయన అవగాహన రాయిత్యానికి నిదర్శనం అన్నారు. తన డివిజన్ ఫరిధిలో 2.46 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని, మరో రూ.1.46 కోట్ల పనులు రెండో దశలో ఉన్నాయని పేర్కొన్నారు. పదే పదే అసత్యాలు చెబుతూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం నుంచి నిధులను తీసుకొచ్చే దిశగా ఎమ్మెల్యే కృషి చేయాలని మేయర్ సూచించారు. సమావేశంలో కార్పోరేటర్ శ్రీనివాసులు, ఇషాక్, రహంతుల్లా, కమల్‌భూషణ్, నాయకులు రామచంద్ర, కుళ్లాయిస్వామి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాజ్యాంగ ప్రస్థావనను సామూహికంగా పఠించాలి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

**శ్రీ సత్యసాయి జిల్లా, నవంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి**



జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం 11.30 గంటలకు అన్ని కార్యాలయాలలో రాజ్యాంగ ప్రస్థావనను సామూహికంగా పఠించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో కలెక్టర్ తెలియజేస్తూ, సంవిధాన దినోత్సవాన్ని ప్రతి ప్రభుత్వ శాఖ, కార్యాలయం, సంస్థలో తగిన గౌరవంతో నిర్వహించాలని, రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతో ప్రాముఖ్యమైందన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సామూహిక పఠనాన్ని నిర్వహించాలనే ఆదేశాలను జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని పోలీస్ శాఖ, అన్ని జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితర శాఖలు తమ తమ పరిధిలోని అధికారులతో కలిసి ఈ సామూహిక పఠన కా ర్య క్ర మా న్ని నిర్వహించాల్సిందిగా సూచించారు. అందరు అధికారులు తమ పరిధిలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించి, దాని గురించి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# వాచ్‌మ్యానే వంట మాస్టర్... స్టూడెంట్స్‌కు ఫుడ్ పాయిజన్....

**మొదటిపేజీ తరువాయి...**



కూరలో పురుగులు ఉన్నాయని చూపుతున్న విద్యార్థులు

కారకులైన వ్యక్తులపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సైతం ఆదేశించినట్లు "ప్రభాత వార్త "కు మంత్రి తెలియజేశారు. ఈ సంఘటనలు కళ్యాణదుర్గం ప్రాంతంలోని వర్లీ గ్రామానికి చెందిన 8వ తరగతికి చెందిన జాహ్నవి, అనంతపురం రూరల్ ప్రాంతానికి చెందిన ఆరవ తరగతి విద్యార్థి భానుప్రియలతోపాటు వైష్ణవి, జైష్ణవి, ఎం దీపిక, జైష్ణవి, ఆర్ దీపిక తదితర విద్యార్థులకు మంగళవారం మధ్యాహ్నం తిన్న భోజనం వల్ల అస్వస్థకు గురై గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు పొందారు. అయితే ప్రధానంగా గత మూడు నెలల క్రితం నూతన ప్రిన్సిపాల్ వచ్చిన నాటి నుంచి ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయని ఆమె ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటూ వస్తు వెళుతోందని, ముఖ్యంగా ప్రతిరోజు వంట మాస్టర్ లేక వాచ్ మెన్ ఏ వంట మాస్టర్ గా మారి వంట చేసే పరిస్థితి వచ్చిందని, కూరల్లో వాడే కూరగాయలు సైతం నాచురకం కొనుగోలు చేస్తారని, హాస్టల్ లోని కూరగాయల గదిలో ఎలుకలు ఇష్టారాజ్యంగా ఉంటాయని బాధిత విద్యార్థులు తెలియజేస్తున్నారు. తరచుగా వన్డే కూరల్లోగాని అన్నంలోగానీ పురుగులు బయటపడు తుంటాయని ఎన్నిసార్లు విద్యార్థులు చెప్పిన పట్టించుకోకపోవడంతో ఈ మధ్య కాలంలో హాస్టల్లో విద్యార్థులకు వాంతులు విరేచనాలు విష జ్వరాలు అనునిత్యం సోకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులను పరామర్శించిన.. గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు. గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులు అస్వస్థకు గురయ్యారన్న సమాచారం మేరకు జిల్లా గిరిజన సంఘం అధ్యక్షులు , గోరంట్ల మార్కెట్‌యార్డ్‌డైరెక్టర్ రవీంద్రనాయక్ గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీస్తూ మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. జరిగిన సంఘటనపై ఉన్నత అధికారుల విచారణలో వాస్తవాలు తెలియాల్సి ఉంది.